జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 18 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 253 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తీక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:17 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

**చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది**

న్యూఢిల్లీ,నవంబర్ 17(ప్రజాజ్యోతి): పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై జరిపిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' నుంచి తాము పాఠాలు మిగతా1 2లో..

## ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

**విడుదల చేసిన మంత్రి దామోదర రాజనర్సింహా**


హైదరాబాద్,నవంబర్ 17(ప్రజాజ్యోతి): వివిధ విభాగాల్లో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ – ఎఎ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఈ పోస్టులకు మిగతా 2లో..

# విషాద యాత్ర

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

**డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు**
**మంటలు చెలరేగి 46 మంది మృత్యువాత**

- ప్రమాదంలో బతికిబయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- సౌదీ ఘటనపై ప్రధాని, జై శంకర్ దిగ్భ్రాంతి
- సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి
- వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా
- అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం
- అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లుకు కేబినేట్ నిర్ణయం



హైదరాబాద్,నవంబర్17(ప్రజాజ్యోతి): సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం మిగతా 2లో..

## డిసెంబర్ రెండోవారంలో
# స్థానిక ఎన్నికలు

- ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
- కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్
- ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో ప్రచారం
- గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం
- వెట్టినుంచి విముక్తితో పాటు ఉద్యోగ భద్రత
- సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా బిల్లు
- చర్చించి ఆమోదించిన తెలంగాణ కేబినేట్



హైదరాబాద్,నవంబర్17(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని మంత్రివర్గ భేటీ స్పష్టం చేసింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా మిగతా 2లో..



## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు
# ఉరిశిక్ష

**అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం**

## ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

ఢాకా,నవంబర్ 17(ప్రజాజ్యోతి): ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం మిగతా 2లో..

## నిర్ణయం మీరు తీసుకుంటారా?
# మేము తీసుకోవాలా ?

**పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ**

- స్పీకర్ తీరును తప్పపట్టిన సుప్రీం
- నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం



న్యూఢిల్లీ,నవంబర్17(ప్రజాజ్యోతి): తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు మిగతా 2లో..

# వదిలిపెట్టేదేలే

**దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం**

**పాతాళంలో దాక్కున్నా పట్టుకుని శిక్షిస్తాం**

## హోంమంత్రి అమిత్ షా హెచ్చరిక



న్యూఢిల్లీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి): ఢిల్లీ కారు పేలుడు నిందితులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. పాతాళంలో ఉన్నా వేటాడి పట్టుకొచ్చి మరీ కఠిన శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. సోమవారం హరియాణా లోని ఫరిదాబాద్‌లో జరిగిన నార్తరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీ పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని మూలాల నుంచి నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. 2025, నవంబర్ 11న భారీ పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మిగతా 12లో..

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

**ఖమ్మం జాగృతి బాటలో కవిత వెల్లడి**

ఖమ్మం, నవంబర్ 17(ప్రజాజ్యోతి): డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి మిగతా 12లో..

## అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

**హైదకోర్టు ఆదేశాలతో హైడ్రా చర్యలు**

హైదరాబాద్, నవంబర్17(ప్రజాజ్యోతి): భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో గచ్చిబౌలిలో సోమవారం భారీ కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌సీఐ లే అవుట్‌లో అక్రమంగా మిగతా 12లో..

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు
# తీరని నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సీపీ సజ్జనార్
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు
- సినీ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న పైరసీకారులు
- ఐబొమ్మ రవి అరెస్‌తో అప్రమత్తం కావాలి
- పైరసీ ద్వారా వ్యక్తిగత సమాచారం కూడా చోరీ
- కమిషన్‌ను అభినందించిన చిరంజీవి, తదితరులు

హైదరాబాద్, నవంబర్17(ప్రజాజ్యోతి): పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో



# సంపాదకీయం

## గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !

తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యయాని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీలను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగమించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

# నిర్ణయం మీరు తీసుకుంటారా? మేము తీసుకోవాలా ?

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

# డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంనే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పు నిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు. తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ భేటీలో 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక ఖభద్రత, సంక్షేమం బిల్లు-2025'పై చర్చించిన అనంతరం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. కేబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే దేశంలోనే తొలిసారిగా సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం తెచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుంది. ఇకపై గిగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తిస్తుంది.ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం రవాణా (మొబిలిటీ), డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేస్తున్నారు. వీరు సాధారణంగా వారానికి 7 రోజుల పాటు రోజుకు 10 నుంచి-12 గంటల చొప్పున వర్క్ చేస్తున్నారు. వీరి ఆదాయంలో ప్లాట్‌ఫామ్‌లు 20 నుంచి 30శాతం వరకు కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో వారికి స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకుండాపోవడం ప్రధాన సమస్యగా ఉంది.

తాజా బిల్లులో గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు' పేరుతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనుంది.

# విషాద యాత్ర

మొదటిపేజీ తరువాయి..

సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెద్దాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెద్దా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్లు తెలుస్తోంది. సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

## ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అభ్యర్థుల జాబితాను అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగాలకు పరీక్ష రాసిన అభ్యర్థులు ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ వైద్యారోగ్య శాఖలో 1,284 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 24,045 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను 2024, నవంబర్ 10వ తేదీన నిర్వహించారు. మొత్తం 23,323 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి.. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన ప్రభుత్వం.. తాజాగా ÷నైల్ మెరిట్ లిస్ట్(ఉద్యోగానికి ఎంపికైన వారి జాబితా)ను విడుదల చేసింది. కొత్తగా ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోధనాస్పత్రులు, జిల్లా, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించనున్నారు.

## ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

మొదటిపేజీ తరువాయి..

నేర్చుకున్నామని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. గతేడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక ట్రైలర్ మాత్రమేనని, పొరుగుదేశం మళ్లీ దారి తప్పితే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన 'చాణక్య రక్షణ సదస్సు'లో ఆయన మాట్లాడుతూ, 88 గంటలపాటు సాగించిన 'ఆపరేషన్ సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. 'భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ తిరిగి దారి తప్పితే ఎలా బాధ్యతగా వ్యవహరించాలో గుణపాఠం నేర్పిస్తాం' అని జనరల్ ద్వివేది అన్నారు. ఎప్పుడు ఆపరేషన్ చేపట్టినా దాని నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, త్రివిధ దళాల మధ్య సమన్వయం, సరఫరాలు సక్రమంగా అందేలా చూసుకోవడం, ప్రతి దశలోనూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి చాలా కీలకమైనవిగా 'ఆపరేషన్ సిందూర్' నుంచి గ్రహించినట్టు చెప్పారు. అతి తక్కువ సమయం లోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి దశలోనూ సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అనివార్యమని చెప్పారు. బలగాల మధ్య సమన్వయం చాలా అవసరమని, అందులోనూ యుద్ధాలు ఇవాళ బహుళ మాధ్యమాల్లో జరుగుతున్నాయని అన్నారు. భూమి, ఆకాశం, సైబర్ రంగం, సమాచార యుద్ధం... వెరసి సమగ్ర యుద్ధం అవుతోందన్నారు. ఆర్మీ మాత్రమే యుద్ధం సాగించలేదని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా యుద్ధం సాగించాల్సి ఉంటుందని చెప్పారు. ఇవాళ యుద్ధం అంటూ వస్తే ఎన్ని గంటలు జరుగుతుందో చెప్పలేమని, ఆపరేషన్ సిందూర్ 88 గంటలపాటు సాగించామని, వచ్చేసారి నాలుగు నెలలైనా కావచ్చు, నాలుగేళ్లు పట్టవచ్చని అన్నారు. ఇలాంటప్పుడు యుద్ధానికి సరిపడినన్ని ఆయుధాలు మన వద్ద ఉన్నాయా? అనేది చూసుకోవాలని, లేనిపక్షంలో అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రఘటన అనంతరం భారత్ తీసుకువచ్చిన 'న్యూ నార్మల్' విధానంపై మాట్లాడుతూ, ఒకే సమయంలో చర్చలు, ఉగ్రవాదం కొనసాగలేవని చాలా స్పష్టంగా ఈ విధానంలో చెప్పడం జరిగిందన్నారు. ఒక దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంటే, అది ఇండియాకు ఆందోళన కలిగించే విషయమని, ప్రగతిని ఇండియా కోరుకుంటోందని, అందుకు అవరోధం కలిగించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతియుత ప్రక్రియకు భారత్ సహకరిస్తుందని, అప్పటివరకూ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న వారికి ఒకే రీతిన గుణపాఠం చెబుతుందని అన్నారు.

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

మొదటిపేజీ తరువాయి..

ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు. సినీ ఇండస్ట్రీ మీద చాలామంది ఆధారపడి ఉన్నారని వాళ్ల కష్టాన్ని దౌర్జన్యంగా దోచుకుంటుంటే బాధగా ఉంటుందని చిరంజీవి అన్నారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ అనంతరం చిరంజీవి మాట్లాడారు. అంతకుముందు సౌదీ ప్రమాదంలో మృతులకు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ పైరసీ నుంచి ఎలా తప్పించుకోవాలని ఆలోచిస్తూనే ఉన్నాం. ఇండస్ట్రీ మీద పరోక్షంగా, ప్రత్యక్షంగా లక్షల మంది ఆధారపడి ఉన్నారు. లైట్‌బాయ్ దగ్గర నుంచి పెద్దపెద్ద డైరెక్టర్ల వరకూ ఇండస్ట్రీపై ఆధారపడి ఉన్నారు. ఇంతమంది కష్టాన్ని ఒకడు దౌర్జన్యంగా దోచుకోవడం.. తిరిగి పోలీసులకే సవాలు విసరడాన్ని తట్టుకోలేకపోయాం. ఇలాంటి సమయంలో గత సీపీ సీవీ ఆనంద్ అనంతరం సజ్జనార్ చాలా కృషి చేసి నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసులో పనిచేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

# "అభివృద్ధికి నోచుకోని చెరువు "!అధికారుల పట్టింపు కరువు!



మంచిర్యాల రూరల్ నవంబర్ 17(ప్రజాజ్యోతి) : మంచిర్యాల నగర హృదయంలో ఉన్న" రాముని చెరువు" ఒకప్పుడు నగరానికి అందాన్ని ఇనుమడింపజేసిన ముఖ్యమైన నీటి వనరం. అయితే కాలక్రమేణా ఈ చెరువు పరిసరాలు అనధికార నిర్మాణాలకు, భూ కబ్జాలకు పెచ్చుమీరిన వేదికగా మారిపోయాయి.అధికారిక గణాం కాల ప్రకారం సర్వే నెంబర్ 406లో ఉన్న ఈ చెరువు 47 ఎకరాలు 32 గుంటలు విస్తీర్ణంతో నమోదై ఉంది.2008లో చిన్న మధ్య తరగతి పట్టణాభివృద్ధి (ఐడిఎంఎస్టి) పథకం కింద అప్పటి ప్రభుత్వం రూ.50 లక్షల నిధులతో చెరువు చుట్టూ కట్ట నిర్మాణా నికి శ్రీకారం చుట్టింది. అయితే చెరువు అభివృద్ధి అక్కడికే పరిమితమైపోయి, అనతి కాలంలో చెరువును రక్షించేందుకు అవసరమైన చర్యలు లేవన్నది స్థానికుల వేదన.జీవో నెంబర్ 168 ప్రకారం చెరువుల పరిధిలోని శిఖం భూముల్లో ఏ విధమైన నిర్మాణాలు, అభివృద్ధి పనులు చేపట్టరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అయితే రాముని చెరువుకు చెందిన మొత్తం 37 ఎకరాల శిఖం భూముల్లో అనధికార నిర్మాణాలు పెచ్చుమీరుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.ముఖ్యంగా హైటెక్ సిటీ కాలనీ ఏర్పాటుకు ముందు ఈ ప్రాంతంలో పెద్ద చెరువు కబ్జాకు గురైందని ప్రకృతి ప్రేమికులు అంటున్న మాట. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.3.50 కోట్లు కేటాయించి మున్సిపాలిటీ చేపట్టిన అభివృద్ధి పనులు కూడా మధ్యలోనే ఆగిపోయాయి.చెరువు పరిస రాల్లో వాకింగ్ ట్రాక్,ట్రాక్ ఇరువైపులా ఇనుప గ్రిల్స్, బతుకమ్మ నిమజ్జనానికి రెండు వైపులా మెట్లు,చెరువులోని మురు గును తొలగించడం, చెరువులోని మలినలు శుభ్రపరిచి బోటింగ్ సైతం ఏర్పాటు చేయాలని నిధులు సమకూర్చిన అవి కలగానే మిగిలిపో యాయి ప్రస్తుతం ఈ పనులు అక్కడే నిలిచిపోయి, పూర్తిస్థాయి పార్క్ రూపకల్పన ఎలా ఉండాలో స్పష్టత లేకుండానే పరిస్థితి కొన సాగుతోంది. శిఖం భూముల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవా



లని, 47 ఎకరాల చెరువును అసలు స్థితికి తీసుకురావాలని స్థానికులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. పారదర్శక సర్వే, కబ్జాల తొలగింపు, పునర్వ్యవస్థీకరణ, పూర్తి స్థాయి పార్క్ అభివృద్ధి, ఇవన్నీ ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.రాముని చెరువు కబ్జాకు సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఇరిగేషన్ ఏఈ, మండల తహసీల్దార్ కలిసి సమన్వయంతో చెరువు స్థితిగతి అభివృద్ధిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రపంచానికే ఆదర్శంగా ఉన్న కేరళ అభివృద్ధి

**– 2025 నవంబర్ 1 నాటికే తీవ్ర పేదరిక నిర్మూ చేసిన కమ్యూనిస్టు ప్రభుత్వం.**

**– సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి**

**మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి) :** కేరళలో కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎల్ డి ఎఫ్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్నే గీటురాయిగా పరిపాలన కొనసాగించడం జరుగుతుం దని మంచిర్యాల జిల్లా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి మంచిర్యాల కలెక్టరేట్ వద్ద సోమవారం కేరళలో కొనసాగుతున్న కమ్యూనిస్టు పాలన విజయాలపై ప్రజలకు వివరించారు . రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందించ డంలో విశేషమైనటువంటి కృషి కేరళ ప్రభుత్వం చేయడం జరి గింది. వంద అక్షరాస్యత,ఆహార పదార్థాల కల్తీ నివారణ, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్య,ప్రభుత్వ వైద్యం అందరికీ అందించడం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనాలు అమలు జరపడం, పేదలకు గృహ వసతి ప్రభుత్వమే కల్పించడం,రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను లబ్ధిదారులకు అందించడం,అధికారంలో ఉన్నవాళ్లు ప్రజలకు అందుబాటులో ఎలా ఉండాలో ఆచరణలో చూపించిన కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో ఉన్న ఎల్డీఎఫ్ ప్రభుత్వం. దేశంలో 28 రాష్ట్రాలు ఉండగా ఒక కేరళ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన పాలన కొనసాగుతుందన్నారు. కమ్యూనిస్టు వ్యతిరేకులు కూడా నిజాయితీగ చెప్పుతున్న స్థితి ఈరోజుల్లో ఉన్నదని, 2021లో తీవ్ర పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకున్న





ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు చేసి 64 వేల కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. తీవ్ర పేదరికంలో మగ్గుతున్న వాళ్లం దర్నీ 2025 నవంబర్ 1 నాటికి వాళ్ళ జీవితాల్లో వెలుగులు నింపే పని ప్రభుత్వం చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, అనుకున్న విధంగానే 64 వేల కుటుంబాలకు ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇవ్వడం, ఉపాధి చూపించడం,విద్య, వైద్యం సౌకర్యాలు కల్పించడం,రుణాలు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చేసే కృషి చేస్తున్నట్లు ప్రజలకు తెలిపారు. దీని ఫలితంగా నేడు తీవ్ర పేదరిక నిర్మూల లక్ష్యాన్ని పెట్టుకున్న ప్రభుత్వం దాన్ని నిర్మూలించి దేశానికి, ప్రపంచానికే ప్రజాపాలన ఎలా చేయాలో సాగలో ఆచరణలో చూపించడం జరిగిందని, కమ్యూనిస్టు పార్టీ పరిపాలనలోనే ప్రజా సంక్షేమం,అభివృద్ధి కొనసాగుతుందన్నారు .ఇతర బుర్జువా పార్టీలు అధికారంలో ఉన్న కాడ ధనవంతుల బొజ్జలు నింపడం,పేదవాళ్ల కడుపున మార్చడం కొనసాగుతుందని, ప్రజలకు సౌకర్యాలు కల్పించబడాలంటే కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని కేరళ అనుభవాలను తెలియజేస్తున్నా మని, ప్రజలు కమ్యూనిస్టు పాలనవైపు ఆలోచనలు చేయవలసిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్మ పున్నం, అభినవ్, అర్షవర్ధన్, ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన భూమిపూజ





**నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. రూ. 8.10 కోట్లతో 5.38 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, ఆఫీస్ సెక్రటరీ రాచకొండ సాగర్, ట్రెజరర్ అల్లం భాస్కర్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, నాయకులు తాజామాజీ కౌన్సిలర్లు సాదం అరవింద్, బిట్లింగ్ నవీన్, నరేందర్, శంకర్ పతి, శ్రీరామోజు నరేష్, జప ప్రసాద్, జుట్టు దినేష్, సాత్విక్, రంజిత్, గంజి రాజు, సుంకరి రాజేష్, బంటి, ఈర్ల విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై స్పందించాలని అదనపు కలెక్టర్ ఆదేశం

**– మున్సిపల్ కమిషనర్‌కు సూచనలు**



**నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్. కాలనీలో శనివారం 15 వ తేదీన నిర్వహించిన జాడు చలావ్ యాత్ర'లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్‌తో కూడిన పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి మౌలిక వసతుల లోపాలు, పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించారు. కాలనీలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ లేమి, చెత్త సేకరణ లోపాలు, వరద నీటి ముంపు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు ఆప్ నాయకులకు వివరించారు. మురుగునీరు నిల్వ కారణంగా మలేరియా, డెంగ్యూ వ్యాధులు విస్తరిస్తుండగా, ఇప్పటికే సుమారు 20 మంది నివాసితులు ఈ రోగాలతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ అంశాలను ఆప్ నాయకులు ప్రజావాణి ద్వారా అధికారులు దృష్టికి తీసుకెళ్లగా, జెసి గారు వెంటనే స్పందించి, వై.ఎస్.ఆర్. కాలనీ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జనరల్ సెక్రెటరీ సిహెచ్ వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ట్రెజరీ అబ్దుల్ సాదిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వసంతరావు పాల్గొన్నారు

## పత్తి కొనుగోళ్ల నిలిపివేత

**లక్ష్మణ చాంద, నవంబర్ 17, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పత్తి అసోసియేషన్ సీసీఐ కొనుగోళ్ళు,ప్రైవేటు పత్తి కొనుగోళ్ళు తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్ అసోసియేషన్ పిలుపు మేరకు పత్తి కొనుగోళ్ళు నిలిపివేసినట్లు జిల్లా రైతులకు లేక ద్వారా తెలియ చేశారు. సోమవారం ఈనెల 17 తారీకు నుండి సీసీఐకి పత్తి అమ్ముకునే రైతులు స్లాట్ బుకింగ్ చేసుకున్న కూడా పత్తి తీసుకు రావద్దని తదుపరి ఆదేశాలు వచ్చేవరకు అమ్మకానికి రైతులు రావద్దని జిల్లా మార్కెటింగ్ అధికారులు తెలియజేశారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి**



**ఖానాపూర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఖానాపూర్ పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మస్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభు త్వం రైతు ప్రభుత్వం అని రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి లాభాలు గడించాలని సూచించారు. సిబ్బంది అందుబాటులో ఉంటారని రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకులు ఆకుల వె%ళి%క గౌడ్, నిట్ట రవి, శంకర్, గాజుల గంగన్న, నరసయ్య లతోపాటు సీఈవో భూమి ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

## వెంగ్వాపేట్‌లో వైభవంగా శ్రీ సారగమ్మ విగ్రహ ప్రతిష్ఠ







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా లోని వెంగ్వాపేట్ గ్రామంలో గత మూడురోజుల నుండి శ్రీ సారగమ్మ మరియు నాభిశిల నూతన విగ్రహ ప్రతిష్టాపణ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టాపణ కోరుట్లకు చెందిన సేనాపతి ఆచార్య కృష్ణచంద్ర వేదమంత్రోచ్చారణల మధ్య జరిగింది. మూడురోజులుగా సాగుతున్న ఈకార్యక్రమంల్లో మొదటి రోజు సాయంత్రం నూతన విగ్రహాలను ఊరేగింపుగా తీసుకవచ్చి యాగశాలలోకి తీసుకొని వచ్చి మొదటగా అఖండ జ్యోతిప్రజ్వలన, గణపతి, గౌరి పూజ, పుణ్యాఃవా చనం, ఋత్విక్ వర్ణన, రక్షాబంధ నం అనంతరం సంర్వతోభద్ర మండలం, యోగినీ, నవగ్రహ, వాస్తు, నక్షత్ర మండల స్థాపన తో పాటు నూతన విగ్రహాలకు జలాదివాసం నిర్వహించారు. రెండవ రోజు ఉదయం స్థాపిత దేవత నిత్యారాధన, అగ్నిప్రతిష్ట, గణపతి, నవగ్రహ, వాస్తు హోమాలు చండీయాగం చేసి నిత్యపూర్ణాహుతితో ఉదయం కార్యక్రమం పూర్తిచేసి సాయంత్రం ఆదివాస హోమాలు, మూలమంత్ర హోమం నూతన విగ్రహాలకు ధాన్య, ఫల, పుష్ప, శయ్యాదివాసం నిర్వహించారు. మూడవరోజు ఉదయం నిత్యారాధన, పంచసూక్త హోమాలు, మూల మంత్ర హోమాలు చేసి ముందుగా యంత్రప్రతిష్ట, నూతన విగ్రహ ప్రతిష్ట చేశారు. అనంతరం యాగశా లలో మహాపూర్ణాహుతి నిర్వహించి కుంభప్రోక్షణ చేసి అలంకరణ, నవేధన, మహాహారతి, మంగళా శాసనం, భక్తులకు మహదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వేదపం డితులు కట్టె కళ్యాణ్, కోరుట్లకు చెందిన అఖిల్ సాయి, చెన్నూరు ఇమ్మడి సంతోష్‌లు రుత్వికులుగా వ్యవహరించారు వెంగ్వాపేట్ గ్రామ అభివృద్ధి కమీటీ అద్యక్షులు ఎర్రోళ్ళ భూమయ్య ధంపతులు ప్రతిష్టా పనలో మూడురోజులు యజమానులుగా కూర్చొనగా కమీటీ సభ్యులు చక్కటి ఏర్పాట్లు చేశారు. ప్రతిష్టా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామంలో సాయి సేవా సమితి వారు చక్కటి అన్నదానాన్ని చేశారు.

## రాయితీపై అందుబాటులో జే.జి.ఎల్ విత్తనాలు



**జన్నారం,నవంబర్17(ప్రజాజ్యోతి) :** నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కార్యక్రమంలో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో, పోనకల్ రైతు వేదికలో జేజిఎల్ 2003 విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు జన్నారం మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విత్తనాలు 50% రాయితీపై సరఫరా చేయబడునని, 25 కిలోల బ్యాగు ధర రూపా యలు 475 మాత్రమేనని తెలిపారు. మండలానికి 30 గంటల విత్తనాలు కేటాయించబడినయని అర్హులైన రైతులు మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ప్రాతిపదికన విత్తనాలను అందజేయబడిన తెలిపారు విత్తనాలు కావలసినవారు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ ఖాతా పాస్ బుక్ జిరాక్స్ లను తీసుకువచ్చి విత్తనాలను పొందగలరని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ...



**బెజ్జూర్ నవంబర్ 17(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావా డంతో సోమవారం లబ్ధిదారులు భూమిపూజ చేశారు. త్వరగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వైకుంఠం బిజెపి కార్యకర్తలు సామల తిరుపతి బెన్కిశ్యాం సుందర్ పోన్నప్రవీణ్ పాల్గొన్నారు..

## సింగరేణి పెన్షన్ దారులు నకిలీ కాల్స్, సందేశాల పట్ల జాగ్రత్త

**మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి) :** కొంతమంది మోసగాళ్ళు సీఎంపిఎఫ్ అధికారులుగా నటిస్తూ తెలియని వ్యక్తుల నుంచి పెన్షనదారులకు నకిలీ కాల్స్ లేదా సందేశాలు రావచ్చని, కావున వాటిని నమ్మరాదని, ఫోన్ కు ఎస్ఎంఎస్, వాట్స్ అప్‌ల ద్వారా ఓటిపి,పాస్ వార్డ్,బ్యాంక్ వివరాలు ,వ్యక్తిగత సమాచారం అందించాలని డిమాండ్ చేయవచ్చు నని, సీఎంపిఎఫ్ అధికారులు వ్యక్తిగతంగా మాత్రమే సంప్రదిస్తారని ఈ విషయం పై సీఎంపిఎఫ్ ధన్ బాద్ అధికారులు ఒక నోటీసు ద్వారా బొగ్గు పెన్షన్ దారులకు తెలిపారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులు ప్రతి డివిజన్లో పర్యటిస్తూ సింగరేణి పెన్షన్ దారులు పెన్షన్ పొందదానికి " డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తగు జాగ్రత్తలు పాటిస్తూ మోసపూరిత కాల్స్, సందేశాలను స్పందించకుండా, మన పెన్షన్ కాపాడుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ,అలాగే మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్ళబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య లు సింగరేణి పెన్షన్ దారులకు విజ్ఞప్తి చేశారు.

## మాజీ మావోయిస్టుకి కంటికి శస్త్ర చికిత్స చేయించిన కోటపల్లి పోలీస్

**– పోరు వద్దు – ఊరు ముద్దు**

**– ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి – జనజీవన ప్రవంతిలో కలవండి**




**మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారేపల్లి గ్రామానికి చెందిన ఆత్రం లచ్చన్న, భార్యతో కలిసి గత కొన్ని నెలల క్రితం తెలంగాణ ప్రభు త్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటు వంటి వివిధ రకాల సహాయ సహాకా రాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని లొంగిపోయాడు . మాజీ మావోయిస్టుకు పోలీస్ శాఖ తరుపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి సహాయం, సమస్య ఉన్న అండగా ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ ఆత్రం లచ్చన్నకు కంటి చికిత్సను మంచిర్యాల లోని పవన్ ఆప్టికల్స్ ద్వారా ఉచితంగా కంటి చికిత్సను చేయించారు.

## విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలి

**– ఎంఈఓ మల్లేశం,మాదారం ఎస్సై సౌజన్య**



**తాండూరు నవంబర్ 17 ప్రజాజ్యోతి :** విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకొని ఉన్నతమైన లక్ష్యాల వైపు అడుగులు వేయాలని మండల విద్యాధికారి మల్లేశం,మాదారం ఎస్సై సౌజన్య లు అన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన ఉపన్యాస పోటీలను నారీ యువశక్తి ఫోరం ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఝాన్సీ లక్ష్మీబాయి ని విద్యార్థినులందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఆధునిక భారతదేశంలో మహిళల పాత్ర అనే అంశం మీద ఉపన్యాసం, డిజిటల్ యుగంలో మహిళా రక్షణ అనే అంశం మీద వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినిలు సుమారు 50 మందికి పైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అచులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,మాజీ ఎంపీపీ సిరంగి శంకర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దత్తాత్రేయరావు బిజెపి సీనియర్ నాయకులు పులగం తిరుపతి,దూడపాక భరత్ కుమార్,కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయురాలు సుమన చైతన్య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 బాల బాలికల క్రికెట్ ఎంపిక

**69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో**






**నిర్మల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అండర్ 17 బాల బాలికల క్రికెట్ ఎంపిక పోటీలు ప్రారంభించారు. డిఈవో మాట్లాడుతూ ఇష్టమైన క్రికెట్ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ,క్రికెట్ క్రీడలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో ఎంపికై రాబోయే రోజుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అదేవిధంగా జాతీయస్థాయికి ఎంపికయి జిల్లా పేరును నిలపాలని క్రీడాకారులకు సూచించారు. రాబోయే రోజుల్లో నిర్మల్ జిల్లా నుంచి ఐపిఎల్ లో స్థానం సంపాదించేలాగా కృషిచేసి నిర్మల్ జిల్లా జాతీయ స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.చదువుతోపాటు క్రీడల్లో ఉత్తమంగా రాణించాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు క్రికెట్ క్రీడలో ఇటీవల మహిళల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన స్పూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, కన్వీనర్ రాజు నాయక్, టీజీపీఇటీఏ ట ప్రధాన కార్యదర్శి వన్నెల భూమన్న మరియు టీ ఎస్ పీ టీ ఇ ఎస్ అధ్యక్షులు అంబాజీ, ప్రధాన కార్యదర్శి డేవిడ్ బెనర్, టీ అర్ టీ ఎస్ అధ్యక్షులు దర్శనం .దేవేందర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్,పెంట అశోక్, నిర్మల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు రమణ రావు, ఎం శ్రీనివాస్, శ్రీనివాస్, నచ్చేందర్, మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా రెండు నెలల్లో 5 కేసుల్లో శిక్షలు ఖరారు

**– పిపి కల్వకుంట్ల వినోద్ రావును సన్మానించినజిల్లా పోలీసులు**

**ఖానాపూర్ నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో రెండు నెలల్లో5 కేసులను చేజించి బలమైన సాక్షాలను ప్రవేశపెట్టి శిక్షలు విధించడానికి కృషిచేసిన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావును ఖానాపూర్ సర్కిల్ పోలీసులతోపాటు జిల్లా పోలీసులు ఆయన చాంబర్లో సోమవారం సన్మానించారు ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, నిర్మల్ టౌన్ సిఐ కృష్ణ,ముధోల్ సిఐ మల్లేష్ లతోపాటు ఖానాపూర్ ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్ జిల్లాలోనిపలువురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు ఖానాపూర్ సర్కిల్ కు సంబంధించిన మైనర్ బాలిక అత్యాచార కేసులొ 20 ఏళ్ల జైలు శిక్ష నిందితుడికి జిల్లా న్యాయస్థానాధికారి శ్రీనిందితుడికివాణి విధించారు ఈ దరిమిలా నిర్మల్ జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్లో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసుల్నిసంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసుల సంబంధించిన వివరాలను సేకరించి సాక్షాదారులు ప్రవేశపెట్టడం లో సఫలం అయ్యాడని పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు పిపి వినోద్ రావుని అభినందించారు.



## టి సాట్ రాష్ట్రస్థాయి పోటీల్లో మూడవ స్థానంలో అఖిల్ సాయి

– విద్యార్థిని సన్మానించిన జర్నలిస్టులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అమరవాయి గ్రామానికి చెందిన అఖిల్ సాయి తెలంగాణ రాష్ట్ర స్థాయి స్టూడెంట్ యాన్యువల్ కాంపిటేషన్ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో బహుమతిని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా పొందడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు కాశపోగు జాన్ అఖిల్ సాయిని శాలువతో సన్మానించి అభినందించడం జరిగింది అనంతరం జాన్ మాట్లాడుతూ.. అఖిల్ సాయి ప్రతి సంవత్సరం టి సాట్ నిర్వహించే పోటీల్లో అఖిల్ సాయి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో సాధించడం చాలా సంతోషకరమని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమములో కురుమన్న, భాస్కర్, పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించండి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణికి మొత్తం 31 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణిలో స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సైతం పాల్గొని పరిశీలించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం.. రెండు కండ్లు లాంటివి

– ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

– రామాజీ పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం



**నాగర్ కర్నూల్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజాస్వామ్యంలో అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లు లాంటివి అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని రామాజ్ పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి నాయకులైన మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గిరి వర్ధన్ గౌడ్, కాశన్న, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య వారితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల కు అన్ని విధాలుగా సంక్షేమ ఫలాలు అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, తాజా మాజీ సర్పంచ్ ఎలికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, ఎస్టీ సేల్ అధ్యక్షుడు కృష్ణా నాయక్, ఉమామహేశ్వర డైరెక్టర్ సైదులు, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, నాగయ్య గౌడ్, మైలారం సుధాకర్ రాజేందర్, మల్లేష్, ఎంపీడీవో జెట్టి రాఘవులు, డి టి కేశవులు, పి ఆర్ ఏ ఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

– ప్రజావాణిలో 48 దరఖాస్తులు

– నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్కర్నూల్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర, జిల్లా, స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణి మీటింగ్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 48అర్జీలు అందాయి, జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు కార్యాలయాల స్థాయిలో పరిష్కరించలేని దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరిగా చేయాలని, పరిశీలన అనంతరం ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్ ద్వారా దరఖాస్తుదారులకు స్పష్టమైన మరియు పారదర్శకమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. తమ పరిధిలో పరిష్కరించలేని సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుదారుకు స్పష్టమైన వివరణ రూపంలో పంపించాలని అధికారులు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** గోపాల్పేట మండలం తాడిపర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్న నిర్వాహకులు అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రఘు, లోకా రెడ్డి, శివన్న, పిట్టల రవికుమార్, ధీరమల్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శీతాకాలపు పొగమంచు ప్రమాదాలు పెరుగుదల

– వాహనదారులు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలి

– విజిబిలిటీ తగ్గడంతో రోడ్లపై ప్రమాదాల అవకాశాలు అధికం – జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచనలు



**మహబూబ్ నగర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పరిధిలో శీతాకాలం తీవ్రత పెరగడంతో ఉదయం, రాత్రి వేళల్లో గాఢమైన పొగమంచు ఏర్పడి రహదారులపై ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. ఈ సమయంలో అన్ని వాహనదారులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ద్విచక్ర వాహనదారుల కోసం ముఖ్య సూచనలు**

స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. హై బీమ్ వాడకూడదుబీ లో–బీమ్ మాత్రమే వాడాలి. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు తప్పనిసరిగా వాడుకోవాలి. సడన్ బ్రేకులు వాడకండి, తడి రోడ్లపై స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. మలుపు తిరిగే ముందు తప్పనిసరిగా ఇండికేటర్ ఇవ్వాలి. తెల్లవారుజామున, రాత్రి ప్రయాణాలు నివారించాలి, పొగమంచు తీవ్రత ఎక్కువ. గ్లౌవ్స్ ధరించాలి, చేతులు చల్లబడితే నియంత్రణ తగ్గుతుంది.

**ఫోర్ వీలర్ డ్రైవర్లు పాటించాల్సిన సూచనలు**

ఫాగ్ ల్యాంప్స్ లో బీమ్ లైట్లు మాత్రమే వాడాలి. నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి. సాధారణం కంటే 3, 4 రెట్లు ఎక్కువ దూరం ముందున్న వాహనంతో ఉంచాలి. డిఫాగర్ వాడాలి లేదా విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి. విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి. పొగమంచు ప్రాంతాల్లో, కర్వ్‌ల వద్ద ఓవర్‌టేక్ చేయవద్దు. రోడ్ మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లు గమనిస్తూ నడపాలి. వైపర్స్, లైట్లు, బ్రేకులు ముందుగా తనిఖీ చేసుకోవాలి. సడన్ బ్రేకులు, వేగ మార్పులను నివారించాలి.

**సాధారణ సూచనలు**

ముందుగానే ప్రయాణం ప్రారంభించాలి, తొందరపడకండి. హెడ్లైట్లు, టెయిల్ లైట్లు శుభ్రంగా ఉంచాలి. రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి. విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండాలి. ప్రజల రోడ్డు భద్రతే తమ ప్రాధాన్య లక్ష్యం అని, శీతాకాల పొగమంచు కాలంలో ప్రతీ వాహనదారు పై సూచనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి విజ్ఞప్తి చేశారు.

## ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్









**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్17:** కొడంగల్ నియోజకవర్గం గుండుమల్ గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు.(గృహ ప్రవేశం చేశారు.)ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలట్ గ్రామమైన ముదిరెడ్డి పల్లి కి మొత్తం 104 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అందులో సోమవారం ఆరు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులు కూడా ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. ప్రభుత్వ సహాయంతో లబ్ధిదారులు చాలా చక్కగా ఇండ్లను నిర్మించుకున్నారని చెప్పారు. గ్రామంలో ఇంకా 91 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, బేస్ మెంట్ లెవల్ లలో కొనసాగుతున్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు మోటివేట్ చేస్తున్నామని,నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఇదే సరైన సమయం అని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలు ప్లాస్టరింగ్, తలుపులు, కిటికీల బిగింపు దశల్లో ఉన్నాయని, వారికి కూడా డబ్బులు జమ అవుతున్నాయని, ఏ.ఈ. ఇచ్చిన సమాచారం మేరకు పక్షం రోజులలో మరో 20 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని ఆమె చెప్పారు. వాటిని లబ్ధిదారులకు అప్పగిస్తమన్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, ఈ ఆర్థిక సంవత్సరానికి కొన్ని ఇండ్లను మంజూరు చేశామని, వాటిలో కొంత మంది వివిధ కారణాలతో నిర్మాణాలను ప్రారంభించలేదని, వారి స్థానంలో మిగతా అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా మరికొన్ని ఇండ్లు మంజూరు అవుతాయని, దశల వారీగా అర్హులైన వారందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని ఆమె పేర్కొన్నారు. రియల్ స్టేజ్ బేస్ మెంట్ లెవల్ అని, గ్రామం, మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్ర సాయి పర్యవేక్షణ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శుల ద్వారా మీటింగ్ లు ఏర్పాటు చేసి గైడెన్స్ ఇస్తున్నామని, నిజానికి 5 లక్షలు రావడం దేశంలో ఎక్కడా లేదని ఇందిరమ్మ ఇండ్లకు మన రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తుందని, 5 లక్షలను సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా ఎవరెవరికైతే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయో వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు, అలాగే శ్రీనిధి బ్యాంకు ద్వారా 50 వేల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఏది ఏమైనా,ఎలాంటి సమస్య ఉన్నా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులందరికీ వాళ్ళ ఇండ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, గుండుమల్ తహసిల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట నియోజకవర్గంలో బలోపేతం అవుతున్న జనసేన పార్టీ

– జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్





**దామరగిద్ద నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ కార్యాలయం తెలంగాణ జన జాగృతి యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ హాజరై రెబెన్ కట్ చేసి జనసేన పార్టీ కార్యాలయాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నూతన పార్టీ కార్యాలయంలో పూజ కార్యక్రమాలు చేసి జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ పవన్ కల్యాణ్ నాయకత్వం అడుగుజాడల్లో నడవాలని రాబోయే ఎన్నికల వరకు జనసేన పార్టీ బలోపేతంగా ఏర్పడి జనసైనికులు బలమైన నాయకులుగా నారాయణపేటలో బలమైన పార్టీగా ఎదిగేలా కష్టపడాలని జనసైనికులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి నారాయణపేట కొడంగల్ మక్తల్ నియోజకవర్గాల నుండి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు క్యాతనపల్లి జనసేన నాయకులు అజయ్ కుమార్ రాజు నరేష్ సదానంద్ కృష్ణా లక్ష్మీకాంత్ గ్రామ యువకులు గ్రామ పెద్దలు మక్తల్ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్ బాల్ రెడ్డి భీమేష్ వెంకట్ రెడ్డి పరశు రాం ఉమేష్ శివ పవన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి మాధురి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయాలి

– చలో కలెక్టరేట్ మాదాసి కురువలు



**కొల్లాపూర్ 17 ప్రజా జ్యోతి** మాదాసి మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసే రాజ్యాంగబద్ధంగా సక్రమించే హక్కులను పరిరక్షించాలని మాదాసి కురువ సంఘం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్. మాదాసి కురువలకు తాసిల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలను 2.5 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి ఆయా కుల సంక్షేమ ఆర్థిక అభివృద్ధి పరంగా మాదాసి కురువలకు కుల పత్రాలను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాదాసి కురువలను ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు నిర్లక్ష్యం వైఖరిని వదిలి మాదాసి కురువలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని సోమవారం ఆర్డీఓ కార్యాలయం నుంచి డిల్లెం బల్లెం కొట్టుకుంటూ భుజాన గొంగడి తో చేతుల కర్ర ర్యాలీగా వాహనంలో నాగర్ కర్నూలుకు బయలుదేరిన మాదాసి కురువలు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ధర్నాకు మాదాసి కురువలు తుఫాను బండి వాహనం తీసుకొని కొల్లాపూర్ నుంచి 40 మంది జిల్లా కేంద్రానికి మాదాసి కురువలు బయలుదేరారు. కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం రాష్ట్ర కార్యదర్శి జెమిని బీరయ్య తాలూకా అధ్యక్షులు గోపాల శేషయ్య తాలూకా గౌరవ అధ్యక్షులు గౌగో%శీ%డా ఈదన్నా పర్వతాలు రాముడు మల్లయ్య వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్17:** ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో నెల నెలా ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 26 మంది గర్భిణీల నమోదు కు గాను ప్రసవాలకు గాను 22 సిజరిన్ లు కాగా వాటిలో 15 ప్రైవేటులో జరిగాయని, 4 ఆరోగ్య కేంద్రంలో జరిగాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ ఆమె ఆదేశించారు. హెచ్.బి తక్కువ ఉన్న గర్భిణీలకు ఐరన్ మాత్రం అందించాలన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఆస్పత్రిలో నిమోనియా కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని ఆరా తీశారు. టీబీ ముక్త్ అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నారా ? క్యాంపులో ఎన్ని ఓ పీ లు చూస్తారని, క్యాంపులో మొబైల్ ఎక్స్ రే యంత్రం అందుబాటులో ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి లో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడిగిన కలెక్టర్ కు తాగునీటి సమస్య, ఒక ఇన్వెటర్ కావాలని సిబ్బంది కోరారు. న్యూట్రిషన్ డే, ఎన్సిడి స్క్రీనింగ్ గురించి వాకబు చేశారు. ట్యాబ్ లో సరైన వివరాలు నమోదు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో బాలబాలికలకు ఐరన్ ఫ్లోరిక్ మాత్రలను ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ కేంద్రంలో 20 మంది పిల్లలకు గాను 14 మంది ఉండటంపై వివరణ కోరారు. అంగన్ వాడీ కేంద్రం అపరిశుభ్రంగా ఉండటం, లైట్లు సరిగ్గా లేకపోవడం గమనించిన కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పది రోజుల్లో తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. తర్వాత మద్దూరు మండలం దోరెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకుని ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో గుడ్డు ఎన్ని సార్లు ఇస్తారని విద్యార్థులతో ఆరా తీశారు. ఉదయం అల్పాహారం ఏమేమి ఇస్తున్నారని అడిగారు. డైట్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎస్ ఏ – 1 ఎలా ఉందని, పదవ తరగతిలో విద్యార్థుల సంఖ్య వివరాలు తెలుసుకున్నారు. పది గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## వరంగల్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

- విద్యార్థులను ప్రశంసించిన ఉపాధ్యాయులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17, (ప్రజాజ్యోతి) :** వరంగల్ పబ్లిక్ స్కూల్, హనుమకొండలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. భూమి పొరల నిర్మాణం, వాటి లక్షణాలు, ప్రాముఖ్యత వంటి అంశాలను పెద్దూరి ఆదిత్రి, నందిత, నేత్ర, శివాని, విశ్వాస్, బుష్రా వివరించి సందర్శకులను ఆకట్టుకున్నారు. భూమి అంతర్భాగంపై రూపొందించిన మోడల్స్ ద్వారా విద్యార్థులు శాస్త్రీయ సమాచారం అందించడంతో పాటు భూగర్భ పరిణామాలు, భూమి క్రస్ట్, మాంటిల్, కోర్ నిర్మాణాల గురించి స్పష్టంగా వివరించారు. విద్యార్థుల ప్రదర్శనను సందర్శించిన ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీచర్ బుష్రా, హౌజ్ ఇంచార్జ్ శ్రీదేవి టీచర్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. శాస్త్రీయ జిజ్ఞాస పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని వారు పేర్కొన్నారు.

# మహా రుద్ర యాగం సక్సెస్







**పరకాల, నవంబర్ 17, (ప్రజాజ్యోతి) :** పరకాలలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయ ప్రాంగణంలో భక్తి, విశ్వాసాల నడుమ మహా రుద్రయాగం ఘనంగా నిర్వహించబడింది. వేదఘోషాల మధ్య ప్రారంభమైన ఈ యాగంలో ఉదయం మహాదేవునికి ప్రత్యేక అభిషేకాలు జరిపి, విఘ్నాలు నివారించేందుకు వినాయకుడి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. హోమ క్రతువులో స్థానిక ఎమ్మెల్యే దంపతులు రేవూరి ప్రకాష్ రెడ్డి సునంద, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి చంద్రకళ దంపతులు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పరకాల,ఆర్డీవో డాక్టర్ కే నారాయణ, తహసీల్దార్ విజయ లక్ష్మి,, మున్సిపల్ కమిషనర్ కొడారి సుష్మ,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ వార్డ్ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారితో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు సంప్రదాయబద్ధంగా పూజలు, హోమాలను నిర్వహించారు. ఈ మహా యజ్ఞంలో 644 జంటలు యాగమండపంలో కూర్చొని పూర్ణాహుతులు సమర్పించగా, కార్యక్రమం ఆధ్యాత్మిక మహోన్నతిని సంతరించుకుంది. యజ్ఞాన్ని దర్శించాలని వేలాది మంది భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి ఆనందం వ్యక్తం చేశారు. భక్తులకు అన్నదానాన్ని వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఏర్పాటు చేశారు .యజ్ఞం విజయవంతంగా సజావుగా పూర్తికావడానికి పోలీసు, మున్సిపాలిటీ, వైద్య, అగ్నిమాపక శాఖలు విశేషంగా సేవలందించాయి. పరకాల ప్రాంతం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

ఇలాంటి కార్యక్రమాలు జరగడంతో ప్రాంతమంతా భక్తిశ్రద్ధలు మరింత చిగురించేలా మారింది. ఈ కార్యక్రమాన్ని మహా రుద్రయాగ కమిటీ అధ్యక్షుడు ఎర్ర లక్ష్మణ్, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్రావు పర్యవేక్షించి విజయవంతం చేశారు.కార్యక్రమం సజవుగా కొనసాగేందుకు పరకాల ఏసీపీ సతీష్ బాబు ఆధ్వర్యంలో సీఐ క్రాంతి కుమార్, శాయంపేట సీఐ రంజిత్ రావు, నెక్కొండ సిఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో పోలీసు శాఖ రక్షణ ఏర్పాట్లు చేశారు.

## భద్రకాళి ఆలయంలో జగద్గురు శంకరాచార్యుల ప్రత్యేక పూజలు

- కార్తీక సోమవారంలో విశిష్ట దర్శనం - భక్తులకు అనుగ్రహ భాషణం



**హనుమకొండ 17 నవంబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సోమవారం ఉదయం పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు, పరమహంస పరివ్రాజకులు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామీజీ సందర్శించారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తరువాత స్నపన మండపంలో జరిగిన కార్యక్రమంలో స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం అందిస్తూ, "కార్తీక మాస సోమవారం శ్రీ భద్రకాళీ సమేత భద్రేశ్వర స్వామి దర్శనం పొందటం, పూజలు చేయడం ఎంతో పుణ్యఫలదాయకం" అని పేర్కొన్నారు. అలాగే ఆలయంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.



దీపోత్సవంలో మహిళల భారీ పాల్గొనడం. సాయంకాలం కార్తీక దీపోత్సవం సందర్భంగా అనేక మంది మహిళలు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మహిళలకు వాయినములు (వేనుములు/వస్తువులు) అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో కార్తీక దీపోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి శేషు, అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమ వివరాలను శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి/సహాయ కమిషనర్ రామల సునీత తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్మీ అధికారులు

హనుమకొండలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లపై సమీక్ష



**హనుమకొండ, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను చెన్నై ఆర్మీ రిక్రూటింగ్ డీడీజీ బ్రిగేడియర్ ఆర్.కే.అవస్థి, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసు డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబంధించిన ఏర్పాట్లు, సదుపాయాలు, సమన్వయం వంటి అంశాలపై ఆర్మీ అధికారులు కలెక్టర్‌తో చర్చించారు. ర్యాలీ నిర్వహణలో జిల్లా పరిపాలన నుంచి అవిశ్రాంత సహకారం అందించాలని వారు కోరగా, కలెక్టర్ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి



- గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి
- సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ & పంచాయతీరాజ్ నిధుల రూ. 7.5 కోట్లు
- బిటి రోడ్డు, సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి 17 నవంబర్ (ప్రజాజ్యోతి) :** ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నేల్ గ్రామాల్లో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ %ఇ% పంచాయతీరాజ్ నిధుల ద్వారా సుమారు రూ. 7.5 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు మరియు అంతర్గత సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు టీజీ క్యాబ్ చైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ..ప్రతీ గ్రామీణ ప్రాంత అభివృద్ధే నిజమైన ప్రజా సేవ. రహదారులు, డ్రైనేజీలు వంటి ప్రాథమిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత ఎత్తుకు చేరతాయి. ఐనవోలు మండలంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మా ప్రభుత్వ ప్రాధాన్యత. ప్రజలు నమ్మి ఇచ్చిన ప్రతి రూపాయిని పారదర్శకంగా, సమయానికి, నాణ్యంగా అభివృద్ధి పనులపై ఖర్చు చేయడానికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ పనులు పూర్తయ్యాక గ్రామాల రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలుగుతుంది" అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర సమీపిస్తున్న సందర్భంగా నేడు పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జాతరకు కావలసిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి కోసం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు లో స్థల సేకరణ జరుగుతుంది దీనితో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, హన్మకొండ జేబీఎం చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, కుస చిరంజీవి, రాయపురం సాంబయ్య, కట్కూరి స్వామి, బోలేపల్లి మధు, చందర్ రెడ్డి, యాకుబ్ పాషా గ్రామ పార్టీల అధ్యక్షులు బరిగేల భాస్కర్, గిరిక రాజిరెడ్డి, ఇల్లెందుల సారయ్య, తో పాటు మహిళా అధ్యక్షురాలు ఇల్లెందుల ఎలీషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ సీనియర్ నాయకులు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి అంగన్వాడి కేంద్రంలో ఘనంగా వయో వృద్ధుల దినోత్సవము

- వృద్ధులను గౌరవిస్తామని ప్రతిజ్ఞ





**రాయపర్తి నవంబర్ 17 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలము లోని కాట్రపెల్లి 2,మొరిపిరాల 2 అంగన్వాడి కేంద్రాలలో సోమవారం ఘనంగా వయో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ యాకూబి , పద్మ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వయోవృద్ధుల దినోత్సవం నిర్వహిస్తారు. గౌరవించడానికి వారి మీద ప్రేమ ,గౌరవం, చాటి చెప్పడానికి వారి సేవలను గుర్తించడానికి సమాజ సేవలో వారి భాగస్వామ్యం గుర్తింప చేయడానికి వారిని గౌరవంగా చూడడం కోసం ఒకరోజు ఇది దినోత్సవాన్ని నిర్వహిస్తారు. సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో వయోవృద్ధులను గౌరవిస్తామని వారి పట్ల ప్రేమ అనురాగం గౌరవం ఆప్యాయతలు అందజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు యాకోబి రమ ,పద్మజ, మరియు వృద్ధులు భద్రమ్మ,పద్మ, భవాని కవిత తదితరులు పాల్గొన్నారు.

# హింసా రహిత సమాజం కోసం అందరి భాగస్వామ్యం అవసరం



**ఆత్మకూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన**




**ఆత్మకూరు, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** హింసా రహిత సమాజం కోసం అందరి భాగస్వామ్యం అవసరమని ఆత్మకూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన తెలిపారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ ఎంపీడీఓ కార్యాలయం లో మహిళలు మరియు బాలికల పై హింసా నివారణకు మండల ప్రభుత్వం శాఖల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్న ఆడపిల్లలకు సమాన అవకాశాలు తల్లితండ్రులు కల్పించటం లేదని అన్నారు. మహిళలపై అనేక రకాల ఆంక్షలు విధిస్తూ, మహిళలను వివక్ష కు గురిచేస్తున్నారని అన్నారు. పేదరికం, కట్టుబాట్లు మహిళాభివృద్ధి కి ఆటంకం కాకూడదని, ఉచిత విద్య, సదుపాయాలు, స్కాలర్ షిప్స్ మరెన్నో ప్రయోజనాలు, అవకాశాలు ఉన్నాయని అన్నారు. మహిళలు పై జరుగుతున్న హింసను వ్యతిరేకించాలని, సమస్య తో ఉన్న మహిళకు సహకారం అందించి, పరిష్కారానికి దోహద పడాలని అన్నారు. ఆత్మకూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ.. మహిళల మరియు బాలికల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని ముఖ్యంగా లింగ నిర్ధారణ నిషేధం చట్టం, బాల్యవివాహల నిర్మూలణ చట్టం, వరకట్నం నిషేధం చట్టం, గృహ హిమ నుండి మహిళ రక్షణ చట్టం, లైంగిక వేధింపులు నిరోధక చట్టం, పోక్సో మొదలగు చట్టాలపై అవగాహణ కల్పించారు. సమస్యలు ఎదురుకుంటున్న మహిళలు 100 టోల్ ఫ్రీ మరియు షీ టీమ్స్ సంప్రదించాలని అన్నారు. మహిళలు ధైర్యం తో వారి సమస్యలను ప్రభుత్వం మరియు స్వచ్చంద సంస్థల సహకారంతో పరిష్కరించుకోవాలని అన్నారు, తల్లి తండ్రులు పిల్లల యోగ క్షేమలపై తప్పని సరిగా దృష్టి సరించాలి ముఖ్యంగా చెడు వ్యాసణాల, మొబైల్ వాడకం పై పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ.. మహిళల సంస్థ గ్రామ స్థాయి నుండి మహిళల సమస్య ల పరిష్కారానికి 9మంది సభ్యులతో సర్వో దయ మహిళా సహాయత కమిటీ లను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. మహిళా సమస్యల కోసం వ్యవస్థ లు అన్ని కలసి పని చెయ్యాలని కోరారు. గ్రామ స్థాయి లో మహిళలు మరియు బాలికల పై జరుగుతున్న హింసలు, వివక్ష లను పర్యవేక్షణకు మహిళ సహాయత కమిటీస్ సర్వో దయ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

సమస్యల్లో ఉన్న మహిళలు కమిటీస్ ద్వారా గ్రామ స్థాయిలో వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు అన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలకు మహిళలపట్ల గౌరవ భావన కల్పించాలని ముఖ్యంగా మగ పిల్లలకు మహిళలు, ఆడపిల్ల పట్ల ఎలా ప్రవర్తించాలి అని తల్లితండ్రులు నేర్పించాలి అన్నారు. పాఠశాల స్థాయి లో సర్వోదయ సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీస్ ఏర్పాటు చేసి చైల్డ్ రైట్స్ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్స్ పై అవగాహణ కల్పిస్తున్నట్లు తెలిపారు. సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ అరుణ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి ఐకేపీ ద్వారా ఋణలను అందించి మహిళ సాధికారాతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడం ద్వారా కుటుంబ స్థాయి లో మరియు సమాజ స్థాయి లో నిర్ణయ అధికారం సాధించవచ్చు అని అన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో కిషోర బాలికల పై జరుగుతున్న హింసలను నివారించుటకు గ్రామ స్థాయి సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వృదుల సమస్యలు పరిష్కరించాటానికి కోసం సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఎం పి ఎస్ ఓ , హారిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్, అనిల్ కుమార్, ఎం పి హెచ్ ఏ, సర్వో దయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, పంచాయత్ సెక్రెటరీస్, సెర్ప్ సీసీ లు,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, మహిళా గ్రూపుల లీడర్స్, గౌట్ నర్సింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఎస్అర్ఆర్ ఫౌండేషన్

- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి నవంబర్ 17 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో సోమవారం ఇటీవల అనారోగ్యంతో మరణించిన చిలువేరు కొమురుమల్లమ్మ మరియు పెండోట రామనాథం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను పంపిణి చేసి అనంతరం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాధ రవి కాలుకు గాయమై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి, మరియు అనారోగ్యం తో చికిత్స తీసుకున్న ఈర్ల తీర్మాల్ కూతురు ను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు గుడెల్లి వెంకటయ్య, కోలా కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఐత జంపి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కలలకు నిలయాలుగా ఇందిరమ్మ ఇండ్లు

- రామతీర్థంలో తొలి గృహప్రవేశం - హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నల్లబెల్లి/ నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** దశాబ్దకాలంగా ఎదురుచూసిన సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల పథకం వచ్చి నిజమవుతోంది. నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామానికి చెందిన సట్ల ఐలమ్మకు నిర్మితమైన ఇల్లు సిద్ధమై, నల్లబెల్లి మండల కేంద్రంలో తొలి ఇందిరమ్మ గృహ ప్రవేశం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, అడుగంగానే గూడు ఇచ్చిన ప్రభుత్వం ఎమ్మెల్యే కి మా కుటుంబం ఋణపడి ఉంటుంది. మా వంటి పేదల మధ్యకు వచ్చి తోడ్పాటు అందించడం మా అదృష్టం అని భావోద్వేగంగా తెలిపారు.ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతిల్లు కల నిజమవుతోంది. నియోజకవర్గానికి మొత్తం 3,750 ఇండ్లు మంజూరు అయ్యాయి. నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతోంది. ప్రతీ అరుడికి గూడు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి. జిల్లా నాయకులు మాలోతు రమేష్ నాయక్. వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సారి శేఖర్ గౌడ్, వైనాల అశోక్. చిట్యాల ఉపేందర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మంచినీటి బావిని పూడ్చి ఆ భూమి ఆక్రమించిన వారిపై ప్రజావాణిలో ఫిర్యాదు..



**పర్వతగిరి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మంచినీటి బావిని పూడ్చి భూమిని ఆక్రమించుకున్న వారిపై ప్రజాసంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని సోమారం గ్రామంలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ప్రభుత్వ మంచి నీటి బావిని పూడ్చి ఆ భూమిని ఆక్రమించిన గడ్డం పరుష రాములుపై గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇంతవరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గత 50 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వాలు గ్రామ ప్రజల మంచినీటి సమస్య తీర్చాలని ఉద్దేశంతో గ్రామములో బావిని తవ్వి రాతి కట్టడాలతో నిర్మించిన ప్రభుత్వ బావి భూమిని ఆక్రమించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ బావిని పూడ్చి అట్టి భూమిని ఆక్రమించిన గడ్డం పరుష రాములు పై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తూ భూ అక్రమ దారుణంతో కుమ్మక్కై గ్రామ ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు. జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ బావిని పూడ్చిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భావి స్థలాన్ని ప్రభుత్వము స్వాధీనం చేసుకొని అట్టి స్థలానికి హద్దులు నిర్ణయించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జిల్లా నాయకులు తాటికాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంట కుప్పల పాలవుతున్న కాకతీయుల కళా సంపద

**రాయపర్తి నవంబర్ 17 ప్రజాజ్యోతి :** కాకతీయుల కాలం నాటి కళా సంపద ఆనవాళ్లు లేకుండా పెంట కుప్పల పాలవుతున్న పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు గుస గుసలాడుతున్నారు. కొన్ని వందల వేల సంవ త్సరాల క్రితం కట్టిన గుడులు శిథిలమైపోతున్న ఆ కళా సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్న ఎవరు పట్టించుకోకపోవడంతో పెంట కుప్పలు పాలవుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. అధికారులు స్పందించి కళాసంపదను పరిరక్షించాలని రాబోయే తరాలకు తెలిసేలా భద్రపరచాలని ప్రజలు కోరుతున్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయం శిథిలం కావడంతో దాన్ని తొలగించి ఆ స్థానంలో రాయపర్తిలో మరొక శివాల యాన్ని నిర్మించారు. కానీ ఆ గుడికి ఉన్న స్తంభాలను, నిర్లక్ష్యంగా వదిలేయడంతో నేటికీ పెంటకుప్పల్లో దర్శనమిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని భద్రంగా కళా సంపదను కాపాడుకునే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు.



## బస్సుజాత కరపత్రాల ఆవిష్కరణ

**ఆలేరు ,నవంబర్ 17 (ప్రజా జ్యోతి ):**
సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 22 మధ్యాహ్నం ఒంటిగంటకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు




పట్టణానికి బస్సు జాత వస్తుందని అందుకు సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ కడపత్ర ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, శ్రీనివాసరాజు ,ఆంజనేయులు ,స్వామి ,రాజు, స్వామి, జాగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం





ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలన్నారు. ఈ సోమవారం మొత్తం 129 ఫిర్యాదులు రాగా, 73 పిర్యాదులు జిల్లా అధికారులకు, 56 రెవిన్యూ శాఖకు వచ్చాయి. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వర్షం కారణంగా గ్రామాలలో నీరు నిలువ లేకుండా చూడాలని, డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పూర్తిగా శానిటేషన్ చేయాలని. చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.

## పేదరికం... అంగవైకల్యం చదువుకు అడ్డు కాదు

### రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టా పొందిన వెంకటయ్య

**నాంపల్లి,నవంబర్ ,17(ప్రజా జ్యోతి):**



చదువుకు పేదరికం, అంగవైకల్యం అడ్డు కాదని, విద్యుత్ని ఏదైనా సాధ్యమని నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన బాణాల వెంకటయ్య నిరూపించాడు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసి, రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. వెంకటయ్యకు బాల్యంలోనే పోలియో వచ్చి దివ్యాంగుడయ్యాడు. ఒకవైపు పేదరికం, మరొకవైపు వైకల్యం అయినా అతని తల్లిదండ్రులు ఉన్నత విద్యను చదివించారు. వెంకటయ్య బాల్యం నుండి ఎన్నో ఒడిదుడుకులకు లోనవుతూ, చదువులో రాణిస్తూ వైకల్యాన్ని లెక్కచేయకుండా ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ (ఎం. కామ్ ) పూర్తిచేసి, అదే యూనివర్సిటీలో పీహెచ్డీ( కామర్స్) పూర్తి చేశాడు. తెలంగాణ సెట్ మరియు యూజీసీ నెట్ అర్హత సాధించాడు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ చదువుకోవాలని లక్ష్యం, పట్టుదల ఉంటే రిక్షా తొక్కే కొడుకైనా కలెక్టర్ కాగలరని తెలిపాడు. చదువుకు పేదరికం, ఆర్థిక పరిస్థితులు మరియు ఇతర పరిస్థితులు అడ్డు కాదని ఇప్పుడు చదువుకోవడానికి చాలా మార్గాలు ఉన్నాయని, చదువు ద్వారానే జ్ఞానాన్ని సంపాదించవచ్చు మరియు పేదరికాన్ని తరిమివేయవచ్చు, మనిషికి ఉన్నత స్థానం, సమాజంలో విలువ విద్యా ద్వారానే సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు ద్వారా సమాజంలో మార్పు , తద్వారా దేశ అభివృద్ధికి సహాయపడవచ్చునని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**ఆలేరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి ):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన యాట రవి, ఎర్ర ఉదయ్, ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్ సోమవారం పరామర్శించి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల



అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట లోకేష్, జూకంటి సంపత్, పాము అనిత, గడ్డం విజయలక్ష్మి, ఆలేటి పాండు, భాస్కర్ ,రామస్వామి, కరుణాకర్ సుధాకర్ ,సంగీరాజు, శివ, యాదగిరి, పరుశురాం, వెంకటేష్ ,సాయినాథ్ ,మార్కు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుంది

- సాగర్ ఎడమ కాలువ లైనింగ్ మరమ్మతులకు 57 కోట్లు
- చెక్ డాం ఫీడర్ ఛానల్ నిర్మాణానికి 44 కోట్లు
- ప్రతి నియోజకవర్గంలో హ్యాం రోడ్లకు నిధులు
- ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి లు
- మిర్యాలగూడలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



**మిర్యాలగూడ, నవంబర్ 17,( ప్రజాజ్యోతి ):**
ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫలాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు అన్నారు. సోమవారం మిర్యాలగూడ లో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల తో కలిసి 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. హైదరాబాద్ నుండి హెలికాప్టార్ లో మిర్యాలగూడ చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్లు పుష్ప గుచ్చాలు అందించి, స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు 74 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 15 కోట్ల టిఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన రోడ్డు, 16 కోట్ల రూపాయల



నిధులతో చేపట్టిన సిసి రోడ్డు మురికి కాలువలను ప్రారంభించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 41 కోట్ల రూపాయల బి టి, సి సి రోడ్డు పనులను, మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు 16 కోట్ల నిధులతో చేపట్టే ఆరు లైన్ల డబల్ రోడ్డును, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా,మున్సిపాలిటీ ఆఫీస్ ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.5 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2.25 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయకట్టులో ఎక్కడ సమస్య లేకుండా సాగునీరు అందిస్తామన్నారు. మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతుల ఖాతాల్లో 72 గంటల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు జమ చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామని సామాజిక న్యాయం సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. సాగర్ ఎడం కాలువ లైనింగ్ కి 57 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. శాంతినగర్ దుబ్బ తండా రావులపెంట చెక్ డ్యామ్ ల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలను, ఫీడర్ ఛానల్ ల నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల



రూపాయలతో హ్యాం రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబల్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ఇదేవిధంగా సాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గం లో 350 కోట్లతో హ్యాం రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారిని10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్- చిట్యాల రోడ్డుకు7600 కోట్లతో చేపట్టనున్నమన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) మాట్లాడుతూ 250 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో హ్యాం రోడ్లను మంజూరు చేసినందుకు, సుమారు 180 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల కోసం చేపట్టిన పనులన్నీ పురోగతిలో ఉన్నాయని, నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, అదనపు ఎస్పీ రమేష్, డిఎస్పి రాజశేఖర్ రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, బెజ్జం సాయి, దేశిడి శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో శునకాలు

**ఆలేరు నవంబర్ 17 ( ప్రజా జ్యోతి )**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో ప్రజలు వచ్చి చికిత్స చేయించుకోవాల్సింది ఉండగా దానికి భిన్నంగా శునకాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి హడలితిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లున్న లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. దావకానకు డాక్టర్ సమయానికి రాకపోవడం చూసి గ్రామస్తులు గతంలోనే మందలించారు. దావకానకు రోగులు రావాలంటే భయపడుతున్నారు. గ్రామస్తులు చాలాసార్లు డాక్టర్లకు చెప్పినప్పటికీ పట్టించుకునే నాధుడు లేడు. శునకాలు దావకానకు వచ్చిన పేషంట్లను బెదిరిస్తున్నాయి. దావఖానలో డాక్టర్లు టిఫిన్లు తెచ్చుకొని తిన్న తర్వాత తినుబండారాలను బయట వేయకుండా లోపలే వేయడంతో శునకాలు తినడానికి వచి ప్రజలను బేధిస్తున్నాయి. దావకాన లోపల తిను బండారాలు అధికంగా ఉండడంతో శునకాలు తిష్ట వేస్తున్నాయి. ఇంత వ్యవహారం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. గ్రామస్తులు సిబ్బంది తీరు మార్చుకోవాలని ఎన్ని సార్లు చెప్పిన అక్కడ ఉన్న డాక్టర్ మాత్రం పట్టించుకోవడం లేదు. దావకాన లోపల పరిశుభ్రంగా లేకపోవడంతో పాములు తేళ్లు తిరుగుతున్నాయని చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు. సంబంధిత పై అధికారులు ఈ విషయంపై స్పందించి వెంటనే సమయపాలన పాటించి దావకాన శుభ్రంగా ఉంచల చూడాలని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# పత్తితో పరేషాన్.. సిసిఐ చెప్పిందే నిర్ణయాలు

### కపాస్ కిసాన్ యాప్ తో రైతుల తిప్పలు

**ఆలేరు ,నవంబర్ 17,( ప్రజా జ్యోతి):**
పత్తి కొనుగోళ్లలో సీసీఐ అమలు చేస్తున్న కఠిన నిబంధనాలపై కాటన్ మిల్లర్స్ ,



ట్రేడర్స్ అసోసియేషన్ అగ్రం వ్యక్తం చేస్తూ మంగళవారం నుండి పత్తి కొనుగోలు నిలిపివేయాలని నిర్ణయించింది. కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ విధానం ఎకరానికి 7 క్వింటాలను మాత్రమే కొనుగోలు చేయడం, కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించకుండా దశలవారీగా ప్రారంభించడంతో రైతులతో పాటు జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో 3 సీసీఐ కేంద్రాలు ఉండగా శ్రీనిధి కాటన్ ఇనిస్ట్యూట్ మొదటిగా ప్రారంభించి 15 రోజుల తర్వాత మల్లికార్జున ఇన్సిట్యూట్, కార్తికేయ ఇన్సిట్యూట్, మీల్లును ప్రారంభించారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు పత్తిని తీసుకువచ్చి అమ్మాలంటే రైతుల ఎదురుచూపులు తప్పడం లేదు. కొనుగోలు కేంద్రాల వద్ద స్లాట్ లభ్యత లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ మార్పులపై సిసిఐ స్పందించకపోవడంతో రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ నేటి నుంచి పత్తి కొనుగోలను పూర్తిగా నిలిపి వేస్తున్నట్టు అధికారులు చెప్పారు. కేంద్ర మంత్రులు అందుబాటులో లేకపోవడంతో వాయిదా వేశారు. సమస్యల మార్పు లేకపోవడంతో మళ్లీ కొనుగోలు నిలిపివేయడమే మార్గమని మిల్లర్లు నిర్ణయించుకున్నారు. అన్ని సీసీఐ కేంద్రాల వద్ద మూసివేత ప్లెక్సీలు, ఏర్పాటు చేశారు. సీసీఐ తీరును కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్చకపోతే పత్తి రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఏర్పవలసిన పరిస్థితి నెలకొంటుంది.
మండల వ్యాప్తంగా సుమారు 4000 ఎకరాలలో పత్తి సాగు చేశారు పత్తి మొక్కల నుంచి దూది తీయాల్సిన కీలక దశలో పంట దెబ్బతిన్నది. గతంలో ఎకరానికి 12 క్వింటల్లా దిగుబడి అంచనా వేసిన సిసిఐ, ఈసారి దానిని ఏడు క్వింటాలకు తగ్గించింది. దీంతో మొత్తం దిగుబడి పడిపోయింది. పైగా స్లాట్ బుకింగ్ విధానం కొనుగోలు ఆలస్యం ప్రారంభం కావడం సిసిఐ ఏర్పాటు చేసిన మూడు సెంటర్లలో ఇప్పటివరకు నామమాత్రంగానే కొనుగోలు చేయడం రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టాయి. ఈ అవకాశాన్ని దళారులు వాడుకొని మద్దతు ధర 8100 ఉండగా రూపాయలు 6000కే క్వింటాల్



కొనుగోలు ప్రారంభించడంతో కొందరు రైతులు విదిలేక అమ్మకాలు జరుపుతున్నారు. మిల్లర్ల కొనుగోలు నిలిపివేత రెండు కలిపి పత్తి రైతులను మరింత నష్టాలకు గురిచేస్తున్నారు. సాగులో భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు ఇప్పుడు తక్కువ రేట్లకే పత్తి అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కేంద్రం వెంటనే జోక్యం చేసుకొని సీసీఐ విధానాన్ని సవరించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కలహాలతో భర్త చేతిలో భార్య హతం..!

### సిరికొండ గ్రామంలో ఘటన!!

**మోతె నవంబర్17 (ప్రజాజ్యోతి):**
భార్యను రోకలిబండతో కొట్టి హతమార్చిన ఘటన సూర్యాపేట



జిల్లా మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో వెలుగు చూసింది. వివరల్లోకి వెళ్ళగా స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు, భార్య భర్తల నడుమ వాగ్వాదాలు కోపద్వేషాలు విషాదాంతానికి దారితీశాయి. ఈ మేరకు భర్త కారింగుల వెంకన్న, తన భార్య కారింగుల పద్మ (40)తో వివాదం పెట్టుకొని ఆవేశానికి లోనై రోకలిబండతో ఆమె తలపై బలంగా విచక్షణ రహితంగా దాడి చేయడంతో. తీవ్ర గాయాలతో పద్మ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయింది. తనే స్వయంగా పోలీస్ స్టేషన్లో లొంగిపోవడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతురాలిని పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా అస్పత్రికి తరలించి,నిందుతుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు కారణమైన భర్త కారింగుల వెంకన్నను అదుపులోనికి తీసుకొని విచారణ కొనసాగుతున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

## ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

### గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించి మాట్లాడిన ఎస్పీ

**నల్గొండ టౌన్ నవంబర్ 17(ప్రజా జ్యోతి):**
ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు



కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని,ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**మోర్తాడ్ నవంబర్17(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్



వెంటనే అమలు చేయాలని నిరసన తెలిపారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతము 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగపరంగా అనేక రకాలుగా నష్టపోయినారని కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఎస్సి ఎస్టి అధ్యక్షులు అధ్యక్షులు వై నరసయ్య ప్రధాన కార్యదర్శి దశరథ్ ఉపాధ్యక్షులు ఎం గంగాధర్ డి బాబురావు మరియు సలదారులు ఎం రాజారాం ఎం రాజేశ్వర్ పాల్గొనారు.

## నిర్భయంగా ప్రజావాణిలో పాల్గొనండి సమస్యలను పరిష్కరించుకోండి

### పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 17 (ప్రజా జ్యోతి)**

నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 20 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను



స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిస్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్నివినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలిపారు.

## తెలంగాణ వర్సిటీ పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ పరీక్షలు ఐదవ రోజు ప్రశాంతం

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 17 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విద్యాలయ పరిధిలో పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ ( ఏపీ ఈ, ఐపిసిహెచ్ ) ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఐదవ రోజు ప్రశాంతంగా జరిగాయి ఈ పరీక్షలు సోమవారం ఉదయం జరిగిన పరీక్షలకు 59 మంది విద్యార్థులకు గాను 59 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 17 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల పరిధిలోని గడ్కోల్, ముషీర్‌నగర్ గ్రామాలలో ఇటీవల



మరణించిన గడ్కోల్ గ్రామానికి చెందిన తాళ్ల నర్సాగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ముషీర్ నగర్ గ్రామానికి చెందిన బట్టు గోపాల్ కుటుంబాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వేమ భాస్కర్ రెడ్డి సోమవారం పరామర్శించారు.పరామర్శ సందర్భంగా కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున అన్ని విధాలా అండగా నిలుస్తామని భాస్కర్ రెడ్డి తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ ప్రజలతో పాటు ఉంటూ, అవసరమైన సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు పేరెంట్స్ డైరెక్టర్ సంపత్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు భానుచందర్ రమేష్ రెడ్డి జై భాస్కర్ అఖిల్ యాదవ్ బసంత్ తలారి హేమంత్ నరేష్ గుర్రాల రంజిత్ లిబియా సంజీవ్, దేగవత్ మోహన్, మాలవత్ గజంలాల్, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు మాలవత్ సంతోష్ నాయక్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు అవసరం

**క్రికెట్ టోర్నమెంట్ ముగింపులో పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య**

**బోధన్ రూరల్ సర్కిల్ వారి సరికొత్త ఆలోచన**

**యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశ భవిష్యత్తు బాగుంటుంది**

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 17 (ప్రజా జ్యోతి)**

బోధన్ డివిజన్ పరిధిలోని బోధన్ రూరల్ , ఎడపల్లి , రెంజల్ పోలీస్



స్టేషన్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీస్ ట్రైనింగ్ మైదానం యందు 26 టీం లను ఏర్పాటు చేసి “ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో “ భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని బోధన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి నిర్వహించడం





జరిగింది. సోమవారం క్రికెట్ టోర్నమెంట్ కు ముగింపు ముగింపు సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, హాజరు కావడం జరిగింది. ముగింపు కార్యక్రమంలో ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించిన కమిషనర్. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రియమైన యువకులకు మీరందరూ ఈ క్రికెట్ టోర్నమెంట్ లో ఉత్సాహంగా పాల్గొని , ఆటలో స్ఫూర్తిని చూపించినందులకు ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు , మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా , మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా భావించాలి. ఈ రోజుల్లో మన సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోంది. ఇది ఒక ప్రమాదకరమైన మార్గం. ఒక్కసారి ఆ వ్యసనాల్లోకి అడుగుపెడితే , జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉంది. యువత దేశ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. మీరు ఆరోగ్యంగా ఉంటూ , మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, అన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశా నిర్దేశం చేస్తాయని అన్నారు. మిమ్మల్ని



వ్యసనాల నుంచి దూరంగా ఉంచి, సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయని. మన బాధ్యతలు మనమే గుర్తించాలి. మంచి స్నేహితులను , మంచి అలవాట్లను ఎంచుకోవాలి. మీరు చేసిన ప్రతి మంచి పని , మీ కుటుంబాన్ని , సమాజాన్ని గర్వపడేలా చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు దానిలోగెలుపొంది విద్యార్థులకు పోలీస్ కమిషనర్ ద్వారా బహుమతులు అందించడం జరిగింది. అలాగే క్రికెట్విజేతలకు కూడా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్ , బోధన్ రూరల్ సిఐ శ్రీ విజయ్ బాబు, బోధ ఎస్ హెచ్ ఓ శ్రీ వెంకట్ నారాయణ, రుద్రూర్ సి. ఐ శ్రీ కృష్ణ, ఎడపల్లి ఎస్. ఐ రమా , బోధన్ రూరల్ ఎస్. ఐ. మచ్చేందేర్ రెడ్డి , రెంజల్ ఎస్. ఐ శ్రీ చంద్ర మోహన్ , కోటగిరి ఎస్. ఐ శ్రీ సునీల్, 26 జట్ల క్రీడాకారులు, యువత బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశంతో రెండు గ్రామాలలో సిఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

### డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 17 (ప్రజా జ్యోతి):**

సిరికొండ మండలంలోని గడ్కోల్, ముషీర్‌నగర్ గ్రామాల్లో సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి లబ్ధిదారుల



ఇళ్లకే వెళ్లి చెక్కులను అందజేయడం ప్రత్యేకతగా నిలిచింది. గడ్కోల్ గ్రామంలో నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 1లక్ష 50వేలు విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేయగా, దీనితో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. అనంతరం ముషీర్‌నగర్ గ్రామానికి చేరుకున్న భాస్కర్ రెడ్డి, అక్కడ ముగ్గురు లబ్ధిదారులకు రూ. 1లక్ష 50వేలు విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..



“ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అవసరమైన చోట సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్ ద్వారా వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలు వచ్చిన వెంటనే మా దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన స్పందిస్తాం” అని తెలిపారు.గ్రామాల్లో ప్రజల అభ్యర్థనలు, సమస్యలను కూడా ఆయన ప్రత్యేకంగా తెలుసుకున్నారు. చెక్కుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే ఇతర పథకాల గురించి కూడా భాస్కర్ రెడ్డి వివరించారు.కాంగ్రెస్ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, భానుచందర్, రమేష్ రెడ్డి, జై భాస్కర్, అఖిల్ యాదవ్, బసంత్, తలారి హేమంత్, నరేష్, గుర్రాల రంజిత్, లిబియా, సంజీవ్, ముషీర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేగవత్ మోహన్ నాయక్, ఎస్ టి సెల్ నాయకుడు సంతోష్ నాయక్, మాలవత్ మోడీ రామ్, బట్టు నందకిషోర్, తారా సింగ్, ఎర్రల రమేష్, గురుజల నరేందర్, జంగాలి గంగాధర్, నాసిలాల్, దేగవత్ రాములు, ధోని, మోహన్ స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సిరికొండ మండలంలో ప్రభుత్వం ప్రజల కోసం తీసుకుంటున్న సంక్షేమ చర్యలకు ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని నాయకులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనైతిక పద్ధతులు అవలంబించింది

**నిజామాబాద్ రూరల్ నవంబర్, 16 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నేత, రాష్ట్ర మంత్రి కేటీఆర్ నేతృత్వాన్ని ప్రశంసించిన మాజీ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జూబ్లీహిల్స్ ఎన్నికల పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గోవర్ధన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేటీఆర్ నాయకత్వంలో పోరావూరి పోరాటానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ, సిపిఎం, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుండాయిజం, రౌడీయిజం, ఆడవాళ్లను బెదిరించడం భారీ మొత్తంలో డబ్బుల పంపిణీతో విజయం సాధించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అవమాన పరుస్తూ ఓటర్లను బెదిరించడం, మైనర్ పిల్లలను తీసుకువచ్చి ఓట్లు వేయించుకోవడం, లాలించడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయని గోవర్ధన్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో రైతందానికి రైతుబంధు, బోనస్ ఆడవాళ్లకు ఇస్తానన్న నాలుగు వేల పెన్షన్ ఇవ్వలేదన్నారు, ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి 50వేల రూపాయలు ఇస్తేనే ముగ్గ పోస్తామని అంటున్నారని విమర్శించారు. రెండు బిల్లులు వచ్చి మూడో బిల్లు రావటం లేదు, దానిని పట్టుకున్న కాంట్రాక్టర్లు 20 ట్రిప్పుల ఇసుక పరిమిషన్ తీసుకొని 100 ట్రాక్టర్ల ఇసుక, మొరం దోపిడి జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రాని చాలామంది బాధపడుతున్నారని అన్నారు. రైతు చనిపోతే రైతుబంధు దిక్కులేదు గతంలో కేసీఆర్ పరిపాలన ఏ విధంగా ఉందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచినామని సంకలు గుద్దుకుంటున్నారు, కానీ అది గెలుపు కాదు అది వాపు అని అన్నారు. వచ్చే మూడు సంవత్సరాలలో ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డికి తగిన



బుద్ధి చెప్తారని అన్నారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల స్థానంలో ఎలక్షన్ వస్తదని ఆయన జోష్యం చెప్పారు. ఆ ఎలక్షన్ లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అని కార్యకర్తలకు తెలియజేశారు. ఏది ఏమైనా మన పార్టీ అధినేత కేటీఆర్ ధైర్యం, నిజాయితీ, పోరాటపట్టిమ, మన పార్టీ కార్యకర్తలు నేర్చుకోవాలని అన్నారు. మన పార్టీ అధినేతగా భావిస్తూ, ఆయన చూపిస్తున్న అభివృద్ధి దిశను మేమంతా అనుసరిస్తున్నాం. కానీ కాంగ్రెస్ మాత్రం అనైతిక రాజకీయాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నిక పూర్తిగా డబ్బు రాజకీయాల పరాకాష్ట,” అని ఆయన అన్నారు.ఎన్నికల వ్యవస్థను కాపాడాలంటే ఇలాంటి ఘటనలపై ఎన్నికల సంఘం అత్యంత కఠినంగా వ్యవహరించాలని గోవర్ధన్ డిమాండ్ చేశారు. ప్రజలు ఈ అవినీతిపరమైన రాజకీయాలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.విలేకరుల సమావేశానికి టీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, గడ్కోల్ భూషణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆయిత ఫిలిప్, తూంపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ అబ్బాస్, సిరికొండ మాజీ సింగిల్విండో చైర్మన్ ఈ జాప్ గోపాల్, బాజిరెడ్డి రమాకాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు తినేటి నర్సారెడ్డి, మహేందర్, సురేందర్, మాజీ సర్పంచులు పోడెడ్ల రమేష్, ఎన్నం రాజారెడ్డి, కనుక శ్రీనివాస్, గంగ నర్సయ్య, పద్మ దేవేందర్, బాలామణి మల్లేష్, ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, రావుట్ల మాజీ సర్పంచ్ రఘు, మాజీ మండల మైనార్టీ అధ్యక్షుడు అన్సారీ, బాడాల సంతోష్, తోట బాలరాజు, బాడాల గంగాధర్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యే ఆదేశంతో ఇల్లు కాలిపోయిన వారికి నిత్యవసర వస్తువులు అందించిన వెల్మ భాస్కర్ రెడ్డి

**నిజామాబాదు రూరల్: నవంబర్, 17 (ప్రజా జ్యోతి)**



సిరికొండ మండలంలోని సర్పంచ్ తండాలో జరిగిన అగ్నిప్రమాదం స్థానికులను కలచివేసింది. మెగావత్ సరదా (లక్ష్మి) ఇంటిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అకస్మాత్తుగా అగ్ని అంటుకుంది. క్షణాల్లో మంటలు విస్తరించడంతో ఇంటిలోని గృహోపకరణాలు, నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయాయి. కుటుంబం తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులో పడింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా రూ. 5వేల ఆర్థికసహాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను కూడా అందజేశారు. బాధిత కుటుంబం తాత్కాలికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా పార్టీ తరఫున అన్ని విధాలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా మెగావత్ సరదా నివాసానికి కొత్త ఇల్లు అవసరమని గుర్తించిన భాస్కర్ రెడ్డి, వెంటనే ఎమ్మెల్యే భూపతి రెడ్డితో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా త్వరితగతిన ఇల్లు సాంక్షన్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, భానుచందర్, కిషోర్ గౌడ్, గౌస్ ఉద్దీన్, ఆకుల జగన్, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్, భూక్య సంతోష్, బాణావత్ మోజీరామ్, చంద్ర గౌడ్ హేమంత్ భాస్కర్ ఫారూఖ్ ఆకుల శ్రీను సామెల్ యూత్ ఉపాధ్యక్షుడు జీవన్, జయరాం జాదవ్, తిరుపతి, రవి నాయక్, లింబ నాయక్, చంద్ర, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 87 దరఖాస్తులు

**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 17. (ప్రజాజ్యోతి)**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఈ



సందర్భంగా ప్రజావాణి లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు సంబంధించి వివిధ రకాల సమస్యల పై అర్జీలను స్వీకరించి అర్జీ దారుని యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించి ఇళ్ల నిర్మాణాలకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు . ఆయా శాఖలకు సంబంధించిన దరఖాస్తులు విద్యా, వైద్యం, మిషిన్ భగీరథ, విద్యుత్, డి డబ్ల్యు ఓ, ఆర్టీసీ, భూభారతి, రెవెన్యు కు సంబంధించిన వివిధ రకాల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు ఈ సందర్భంగా తహసిల్దార్లతో మాట్లాడుతూ భూభారతీ, రెవెన్యు సదస్సులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని, అలాగే ఆయా మండలాల తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజు పర్యవేక్షించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కి 87 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# ఎక్తా ర్యాలీ

- పటేల్ దేశ సమగ్రతకు నాంద
- భారత్‌ను వికసిత దేశంగా తీర్చిదిద్దుదాం
- ఎంపీ రఘునందన్ రావు






**సిద్దిపేట , నవంబర్ 17 , (ప్రజాజ్యోతి) :** పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవంగా ప్రకటించడం ఆయన సేవలకు దేశం ఇచ్చిన గౌరవమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేటలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని ఏకత్వ సందేశంతో ఎక్తా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సాగిన ఈ ర్యాలీకి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు, ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం,ఐక్యత కోసం పోరాడిన మహానుభావుల కథలను పాఠ్యాంశాలలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దేశ సమైక్యతను భంగం చేసేవారికి భవిష్యత్తులో సహనం ఉండదని స్పష్టం చేశారు. భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి అయిన సర్దార్ పటేల్ 565 సంస్థానాలను ఒకే భారతదేశంగా ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. హైదరాబాద్ సహా కొన్ని సంస్థానాలు స్వతంత్ర దేశాలుగా నిలవాలన్న ప్రయత్నాల మధ్య, ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 15న హైదరాబాద్ అధికారికంగా భారతదేశంతో కలిసిందని పేర్కొన్నారు. శ సమైక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలు దేశ అభివృద్ధికి ఆటంకమని ఆయన వ్యాఖ్యానించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సాధనలో యువత ముందుండాలని, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే బాధ్యత కొత్త తరానికి ఉందని పిలుపునిచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ, 565 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశాన్ని నిర్మించిన సర్దార్ పటేల్ దృఢ సంకల్పానికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ, పటేల్ దారిలో నడవడం యువత భవిష్యత్తును బలపరుస్తుందని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలను నాయకులు వీక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యాలను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, క్రీడల అధికారి వెంకటనర్సయ్య, యువజన అధికారి రంజిత్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్, ఎంఇఓలు, పట్టణ అధ్యక్షులు, మై భారత్ కన్వీనర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొముురవెల్లి నూతన ఎస్సైగా
# తోట మహేష్ బాధ్యతల స్వీకారం




**కొముురవెల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో నూతన సబ్‌ఇన్స్పెక్టర్‌గా నియమితులైన తోట మహేష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన కొముురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నూతన ఎస్సై మహేష్‌కు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై తోట మహేష్ మాట్లాడుతూ, జిల్లాలో అతి పెద్ద "పుణ్యక్షేత్రం అయిన కొముురవెల్లి మండలంలో బాధ్యతలు స్వీకరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తాను. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా మరింత బలోపేతం చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్సై సత్యనారాయణ, కానిస్టేబుల్స్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





- రెవెన్యూ, సర్వేర్లను అడ్డుకున్న రైతులు
- తాతల కాలం వచ్చిన భూములు ఇప్పుడు లాగుకుంటే ఇప్పుడు మేము ఎలా బతకాలి
- ప్రభుత్వ నిర్ణయంపై ముని దేవుని పల్లి రైతుల ఆవేదన

# మా భూమి మద్దతు ధర
# తెలపకముందే కంపెనీ పేరుతో ఎలా సర్వే చేస్తారు?

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలంలోని ముని దేవుని పల్లి గ్రామ శివారు సర్వే నంబర్ 92లోని అసైన్డ్ భూములు రైతుల జీవితాల్లో మళ్లీ కలకలం రేపుతున్నాయి. ఇందిరమ్మ కాలంలో భూమిలేని నిరుపేదలకు జీవనాధారంగా ఇచ్చిన 293 ఎకరాల 17 గుంటల భూమి, ఇప్పుడు ప్రభుత్వం పరిశ్రమల పేరిట స్వాధీనం చేసుకునేందుకు టీజీఐఐసీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసింది. సోమవారం భూ సర్వే కోసం వచ్చిన రెవెన్యూ అధికారుల వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇచ్చి మమ్మల్ని బ్రతిక నిచ్చింది ప్రభుత్వం ఇప్పుడు అదే ప్రభుత్వం మళ్లీ ఆ నేలనే తీసుకుంటే మేము ఎలా బతకాలి? అని రైతులు ప్రశ్నించారు. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవనాధారంగా ఉన్న ఈ భూమిని కోల్పోతే తమ కుటుంబాల మనుగడే ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేశారు.

**రైతుల డిమాండ్లు**

తప్పనిసరి అయితే చట్టప్రకారం మార్కెట్ విలువ మేర నష్టపరిహారం ఇవ్వాలని కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. గ్రామానికి హాని కలిగించే కెమికల్,కాలుష్య పరిశ్రమలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయకూడదు. పరిశ్రమల ప్రాతిపదిక, కాలుష్య ప్రమాణాలు, ప్రజల భద్రతపై వ్రాతపూర్వక హామీ ఇవ్వాలి. ఎలాంటి పరిశ్రమలు పెడతారు? కాలుష్య పరిశ్రమలైతే మా గ్రామమే కాదు మా జీవనమే ప్రమాదం. మాకు స్పష్టమైన హామీ లేకుండా ఏ అంగుళం భూమి ఇవ్వము అని రైతులు అధికారులు ఎదుట స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి,కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి, మల్లేశం, చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల
# అధ్యక్షుడు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**కొముురవెల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రీనివాస్‌కు శాలువా కప్పి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు మండలంలో పార్టీ బలోపేతానికి శ్రీనివాస్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రకారం ప్రజాసేవే నా ధ్యేయం. పార్టీ బలపడేలా, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగిస్తాను" అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17 :** మూగ జీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ముందుకు పోతున్నామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పాపన్నపేట్ మండలం చికోడు, నాగసానిపల్లి గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన 02 పశు వైద్యశాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాల కు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో నియోజక వర్గంలో పాపన్నపేట మండలం చికోడు గ్రామంలో ,20 లక్షల నాగ్సన్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న 02 పశువైద్యశాల భవనాలు ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో పశు వైద్య భవనాలను నిర్మించడంతో పాటు అన్ని వసతులు కల్పించి పశుపక్షాదులకు డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, పంచాయతీరాజ్ డి.ఇ పాండురంగారావు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును ఓదార్చిన ఎంపీ



**సిద్దిపేట రూరల్ ,నవంబర్ 17, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన జర్నలిస్టు జీకురు పరమేశ్వర్ తల్లి జీకురు లక్ష్మి ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పరమేశ్వర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు..తల్లి కోల్పోయిన కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి




**సిద్దిపేట రూరల్, నవంబర్ 17 , (ప్రజాజ్యోతి) :** జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అదనపు జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం, వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలు తీసుకుని, బాధితులకు త్వరగా న్యాయం చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పౌరులు భూ వివాదాలు, హౌసింగ్ సమస్యలు, ఆసరా పెన్షన్లకు సంబంధించినవి సహా మొత్తం 160 అర్జీలు సమర్పించారు. ఈ అర్జీలను పునరావృతంగా పెట్టుకునే పరిస్థితి రాకుండా, పూర్తిస్థాయి పరిష్కారం అందించాలని అధికారులు సూచించారు.

# విద్యా ప్రమాణాల పెంపుతోనే ఉత్తమ ఫలితాలు

- వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి




**నంగునూర్,నవంబర్ 17(ప్రజాజ్యోతి):-** విద్యా ప్రమాణాల పెంపు ద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని ప్రముఖ వ్యాపార వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ (ఎంపిపిఎస్) విద్యార్థుల సౌకర్యార్థం సోమవారం నాడు ప్రింటర్‌ను అందచేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, చదువు నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువు విషయంలో పిల్లలు మెరుగ్గా చదవడం కొరకు అవసరమైన తన వంతుగా సహాయం అందిస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూవిద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాల అవసరాలను గుర్తించి సంఘ సేవా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందరం రవి,పాఠశాల ఉపాధ్యాయులు, అనిల్ యాదవ్, బాబు, బాలకిషన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రజల పాలిట
# వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

- బాధిత కుటుంబానికి రూ. 2,50,000/-ల ఎల్ఓసి కాపీనీ అందజేసిన ఎమ్మెల్యే మెదక్ డాక్టర్ మైనంపల్లి రోహిత్
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మస్కారి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 17:** మెదక్ లో పాపన్నపేట మండలం పరిధిలోని యూసుఫ్పేట్ గ్రామానికి చెందిన మాస్కారి లక్ష్మయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ. 2,50,000 (2లక్షల 50 వేల రూపాయలు) ఎల్ఓసి కాపీనీ సోమవారం మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ప్రత్యేక చొరవతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం మాస్కారి లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు ఏల్ ఓసీ కాపీనీ అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. నా మెదక్ నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాస్కార్ లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రో హిత్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.



## మద్దుల్వాయి మాజీ సర్పంచ్
# రామచంద్ర గౌడ్‌కు మాజీ డిప్యూటీ స్పీకర్ ఘన నివాళి



**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17 :** హవెలిఘన పూర్ మండలం మద్దుల్వాయి మాజీ సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్ తండ్రి గుండారం. రామచంద్ర గౌడ్ ఆదివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సోమవారం ముత్తాయికోట గ్రామానికి చేరుకొని రామచంద్ర గౌడ్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ కిరణ్ గౌడ్ పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలిపారు. రామచంద్ర గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కో కన్వీనర్ గడ్డమీద. కృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ శివ, నాయకులు ఫాజిల్, సోహెల్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

## కౌమార దశ పిల్లల
# ప్రవర్తన మార్పు పై ప్రత్యేక కౌన్సిలింగ్

- నెలరోజుల స్పెషల్ డ్రైవ్ - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 17 :** రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు ( 14 నవంబర్ నుంచి. 14 డిసెంబర్ వరకు ) స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన, ఆరోగ్యం పై అవగాహన ,అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన, ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు. కౌమార దశ పిల్లల్లో భయం, వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతు లుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలో నే మొట్టమొదటి సారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశం గా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన
జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 17(ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్డిఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు
- పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సింహులు





**పరిగి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సింహులు అన్నారు. పూడూరు మండలం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద ఉమ్మేంతాల్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయి అని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. అదేవిధంగా షీ టీమ్ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీమ్ నిరంతరంగా పని చేస్తుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 181,100 నంబర్లకు ఫోన్ చేసి సమస్య తెలుపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిదంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం గురించి వివరించారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. షీ టీమ్ బృందం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్, హాస్పిటల్ , చౌరస్తా, దేవాలయాలు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్ వంటి ప్రాంతాలలో నిఘా పెడతారని చెప్పారు. ఎవరైనా భద్రతపరంగా ఇబ్బందులకు గురైన షీ టీమ్ కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటించకుండానే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాధిక, ఉపాధ్యాయులు తో పాటు షీ టీమ్ సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలి

- సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు నిరసన ధర్నా
- తాండూరు లాభి వద్ద నిరసన తెలిపిన ఉద్యోగులు



**తాండూరు నవంబర్ 17 ప్రజాజ్యోతి :** సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్ సిఆర్యుయం) సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి పి రవీందర్ పిలుపు మేరకు తాండూరు యూనియన్ వైస్ చైర్మన్ గజ్జల బుగ్గయ్య నేతృత్వంలో తాండూరులోని లాబీ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మికులకు ప్రభుత్వం ద్వారా రావలసిన వివిధ సదుపాయాలతో పాటు పలు డిమాండ్లతో రైల్వే శాఖకు విన్నవించామని చెప్పారు. లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ , ట్రైన్ మేనేజర్స్, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే అన్ని విభగల కార్మికులకు ప్రభుత్వం ద్వారా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు రైల్వే లాబీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి ప్రకాష్, అసిస్టెంట్ చైర్మన్ చంద్ర శేఖర్, సభ్యులు రమేష్, బెల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం బియ్యంపై అధికారుల పర్యవేక్షణ

- మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి నందిని
- బియ్యం నాసిరకం వస్తే రిటన్ చేయాలి
- ఉపాధ్యాయులకు సూచనలు చేసిన అధికారులు



**తాండూరు నవంబర్ 17 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం కోసం సరఫరా చేస్తున్నా బియ్యం నాసిరకంగా ఉంటే వాటిని వాపస్ చేసేందుకు ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని మల్కాపూర్ రూట్ అధికారి తాండూరు పంచాయతీరాజ్ శాఖ ఏఈ నందిని రెడ్డి స్థానిక ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్ కు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ కూడా మేలు రకమైన సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం అందించాలని ఆదేశాలను అమలు చేయడం కోసం అన్ని పాఠశాలలను పరిశీలిస్తున్నమని చెప్పారు. మధ్యాహ్నం భోజనం పట్టించేందుకు నాసిరకమైన బియ్యం పంపిస్తే వాటిని గుర్తించి తిరిగి వాపస్ చేసే వెసులుబాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించారని చెప్పారు. ప్రతిరోజు విద్యార్థులకు మేను ప్రకారం భోజనం అందించాలని గుర్తు చేశారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 17(ప్రజాజ్యోతి) :** మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం వికారాబాద్ గంగారం సాయి బాబా కాలనీ నందు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ తోపాటు కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్టి ప్యానల్ పని విధానాన్నిపరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్య త ను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎం ఇ ఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు..

## నేనేం చేశాను నేరం!

- విచారణ పేరుతో చితగ్గొట్టిన పోలీసులు
- నేరం అంగీకరించాలంటూ థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పెద్దేముల్ పోలీసులు
- జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు





**తాండూరు నవంబర్ 17 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పోలీసులు ఓ వ్యక్తిని విచారించడం కోసం అంటూ అదుపులోకి తీసుకుని నేరమంగీకరించాలంటూ తమదైన శైలిలో చితగొట్టారు. వివరాల్లోకి వెళితే పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన ఫిరోజ్ అనే వ్యక్తిని ఓ కేసు విషయంలో విచారణ చేయాలనీ పెద్దేముల్ పోలీసులు తనను అరెస్ట్ చేశారని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫిరోజ్ మీడియాకు చెప్పారు. ఆదివారం రాత్రి విచారణలో భాగంగా ఇద్దరు కానిస్టేబుళ్ళు రఫీక్, మురళి తోపాటు ఎస్సై వేణుకుమార్ లు సుమారు 40 నిమిషాల పాటు ఇష్టం వచ్చినట్లు కాళ్లపై చేతులపై పిరుదులపై ఇష్టం వచ్చినట్లు కొట్టారని చెప్పారు. పోలీసులు కొట్టిన దెబ్బల భరించలేక తీవ్ర అస్వస్థతకు గురైనటువంటి చెప్పారు. విషయం తెలుసుకున్న ఫిరోజ్ కుటుంబ సభ్యులు చికిత్స కోసం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారని బాధ్యత కుటుంబ సభ్యులు చెప్పారు. రెండు నెలల క్రితం పొలంలో మృతిచెందిన తన మామ గౌస్ మియా ను హత్య చేసినట్లు అంగీకరించాలని ఒకరి తర్వాత ఒకరు కొట్టారని చెప్పారు. పోలీసులు కొట్టిన సమయంలో కొంత మేరకు గుర్తుందని తర్వాత తాను ఎక్కడికి వచ్చానో కూడా తెలియదని చెప్పారు. తన మామను తానే ఎలా హత్య చేస్తానని మీడియా ముందు మొరపెట్టుకున్నాడు. గౌస్మియా మృతి చెందిన సమయంలో పోలీసులకు పదేపదే అడ్డుకొని పోస్టుమార్టం నిర్వహించవద్దని అడ్డుకోవడంతో ఈయనపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పోలీసుల ద్వార సమాచారం.

## బాలికల యువ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరించిన డిఆర్డిఓ శ్రీనివాస్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 17(ప్రజాజ్యోతి) :** ఆడపిల్లలకు ఉన్నత విద్య, ఆరోగ్యం తో పాటు జెండర్ సమానత్వం కై లైంగిక వేధింపులు, హింసకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర బాలికల యువ సమ్మేళనం కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రిక ను జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తో కలిసి డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం జెండర్ సమానత్వం కై ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే స్నేహ కార్యక్రమం ద్వారా గ్రామాలలో కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బాలికల ఉన్నత విద్య, జెండర్ సామాజిక అసమానతల తొలగించడం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. బాలికల అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అమ్మాయిలు ఎలాంటి అడ్డంకులు ఎదురైనా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఆడపిల్లల సమానత్వం సమితి జిల్లా అధ్యక్షులు జ్యోతి, గాయత్రీ,, ఎంవి ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, ఆశలత, దేవకుమారి, ఉమాదేవి పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితానికి విలువలు, విజ్ఞానం, వ్యవహారదక్షతలతో దిశ కొత్త విద్యా అధ్యాయానికి నాంది

- కేజీఆర్ ఐటిఎం ఫార్మసీ ఒరియెంటేషన్ కార్యక్రమం
- విద్యార్థి జీవితానికి విలువలు, విజ్ఞానం, వ్యవహారదక్షతలతో కొత్త దిశ కేజీఆర్ ఐటిఎం సందేశం డాక్టర్ గంప విజయ్ కుమార్



**రంగారెడ్డి, నవంబర్ 17, ప్రజాజ్యోతి :** హైదరాబాద్ లోని రాంపల్లిలో గల కేజీఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ లో ఫార్మసీ కోర్సులో నూతనంగా చేరిన విద్యార్థులకు అద్భుతమైన, ఉత్సాహభరితమైన ఒరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నూతన విద్యార్థుల్లో విద్యా శ్రమ, వ్యక్తిత్వ వికాసం, వృత్తి ప్రస్థానం పట్ల స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ గంప. విజయ్కుమార్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ కొత్త విద్యార్థులకు సాదర స్వాగతం తెలిపారు. ఫార్మసీ విద్యలో అభ్యసన ప్రామాణికత, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను అలవాటు చేసుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా, విద్యార్థుల మొత్తం వ్యక్తిత్వ వికాసానికి అత్యంత కీలకంగా ఉండే ఏ బిసిడిఇల యొక్క విలువలను ప్రత్యేకంగావిద్యార్థులకు వివరించారు. ఆవఆత్మవిశ్వాసం, బివబుద్ధి ప్రదర్శన, సివసమర్థత, డివదృఢ నిశ్చయం, ఇవఇచ్చే మనసు (పరమార్థ భావం). ఈ ఐదు మూల్యాలు జీవితాన్ని నిర్మించే శాశ్వత సూత్రాలని, వీటిని అనుసరించిన విద్యార్థి ఎక్కడైనా నిలబెడతారని ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.

కేజీఆర్ సంస్థల చైర్మన్ డాక్టర్ కె. గోవిందరెడ్డి కొత్త విద్యార్థులను ప్రోత్సహిస్తూ సంస్థ అందిస్తున్న సౌకర్యాలను, ఆధునిక విద్యా వాతావరణాన్ని, సాంకేతిక మద్దతును మరియు వృత్తి అభివృద్ధికి కావలసిన అన్ని అవకాశాలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన లయన్ జి.కోటేశ్వరరావు, నేషనల్ ప్రెసిడెంట్ డ్రగ్ కంట్రోలర్ ఆఫీసర్స్ ఆఫ్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్, ప్రేరణాత్మక ప్రసంగంతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఫార్మసీ వృత్తిలో ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, క్రమశిక్షణ, నిబద్ధత మరియు నిరంతర విద్యనే విద్యార్థి భవిష్యత్తును వెలిగించే మూలశక్తులని అన్నారు. కేజీఆర్ కళాశాలల డైరెక్టర్ ప్రొఫెసర్ రామణారావు కళాశాలలోని ఆధునిక మౌలిక వసతులు, పరిశోధన వాతావరణం, ఆధునిక ప్రయోగశాలలు మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సంస్థ తీసుకుంటున్న చర్యలను వివరించారు.

విద్యార్థులు జ్ఞానం మాత్రమే కాకుండా విలువలను కూడా ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి.విజయ్కుమార్ (ఫార్మసీ ప్రిన్సిపల్), ప్రొఫెసర్ ఎస్. విజయలక్ష్మి (కేజీఆర్ ఐటిఎం ప్రిన్సిపల్), అధ్యాపకులు డాక్టర్ ఎన్. శిల్పిక, శ్రీమతి శ్రవంతి, శ్రీ నాగరాజు పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయక సూచనలు సలహాలు అందించారు. ఉత్సాహభరితంగా, సానుకూల వాతావరణంలో ముగిసిన ఈ ఒరియెంటేషన్ కార్యక్రమం, కొత్తగా చేరిన ప్రతీ విద్యార్థి విద్యా ప్రయాణానికి శుభారంభం కానుంది అని పలువురు వక్తలు పేర్కొన్నారు.

## మధు యాష్కీ గారిని కలిసిన గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా టీపీసీసీ చైర్మన్ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వారు మాట్లాడుతూ కాలనీ సమస్యలు ఏవి ఉన్నా కూడా నా దృష్టికి తీసుకుని వచ్చి ఆ యొక్క సమస్యలను తీర్చడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది నూతనంగా గెలిచిన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధికి తోడ్పడండి నూతనంగా ఎన్నికైనందుకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్ మరియు మాజీ వార్డ్ మెంబర్ ఆల వెంకట్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బద్రీనాథ్ గుప్తా జగన్ యాదవ్ చైతన్య రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## మూసి వేసిన రోడ్డును తెరవాలనీ జోనల్ కమిషనర్‌కి వినతి

- అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి
- మాస్టర్ ప్లాన్‌లో కూడా రోడ్డు ఉంది
- అన్ని డాక్యుమెంట్లు జత చేస్తున్నాము



**శేరిలింగంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహ బూబ్ పేట్ గ్రామం,చుట్టుపక్కల కాలని వాసులం మీతో మనవి చేసుకునేది ఏమనగా మియాపూర్ డివిజన్‌లో గల మక్తా మహ బూబ్ పేట్ గ్రామం, రెడ్డి కాలని, బీకే ఎన్ క్లేవ్, జేపీ నగర్, హెచ్ ఎంటి స్వర్ణ పూరి తదితర కాలనీల నుండి దీప్తిశ్రీ నగర్, లింగంపల్లి, చందానగర్ వైపు వెల్లాడనికి గత వంద సంవత్సరాలకు పూర్వం నుండి మట్టి రోడ్డు ఉండేది, హెచ్ఎంటి స్వర్ణ పూరి కాలని, జేపీ నగర్, రెడ్డి కాలని, బీకే ఎన్ క్లేవ్ తదితర కాలనీల ప్రజలు ఇదే దారి గుండా రాకపోకలు సాగిస్తుంటారు.జనాభా పెరిగేకొద్దీ ప్రభుత్వం కాలక్రమేనా దీనీపై బీటీ రోడ్డు వేశారు. అనంతరం మీ ఆయాంలోనే సీసీ రోడ్డు కూడా వేశారు. ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డును వేస్తే ఓ వ్యక్తి మధ్యలోకి వచ్చి మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద రోడ్డు ను ఆక్రమించి ఈ స్థలం తనదే అంటూ రోడ్డు కు అడ్డంగా రేకులు పాతి రోడ్డు ను మూసివేశాడు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తుంటే ఉన్న రోడ్డు ను మూసి వేశారు.సదరు వ్యక్తి తన పట్టా భూమి అని చెప్పి ఇతరులకు దారి చూపి ప్లాట్లు గా అమ్మేశాడు.పక్కవాళ్ళకు ప్లాట్లు అమ్మే ముందు ఇదే దారిని చూపి అమ్మేశాడు.తిరిగి ఇప్పుడు ఇందులో నుండి దారి లేదని అన్ని శాఖల అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు.తమ ఆఫీస్ వాళ్ళే కొనుకున్న ప్లాట్లకు ఎల్ ఆర్ ఎస్ కూడా కట్టించుకున్నారు. మేము పలు మార్లు అధికారులకు పిర్యాదు చేయగా వస్తున్నారు,వెళ్తున్నారు తప్పా అతని డాక్యుమెంట్ లను పరిశించడం లేదు. కొనుక్కున్న ప్లాట్ల యజమానులను విచారించడం లేదు.మీరు సదరు రోడ్డును పరిశీలించి రోడ్డును పునరుద్ధరించాలని చుట్టుపక్కల కాలనీల వాళ్ళ తరుపున గ్రామ సంక్షేమ సంఘం సబ్యులం డిమాండ్ చేస్తున్నాము.కాబట్టి మీరే మాకు న్యాయం చేసి దారి చూపాలని కోరుతున్నాము. ప్రజల మేలు కోరే మీరు రోడ్డును వేయిస్తారని ఆశిస్తున్నాము అని మక్త మహబూబ్ పేట్ గ్రామ సంక్షేమ సంఘం, సభ్యులు తెలిపారు

## కార్తీకమాస చివరి సోమవారం కావడంతో కీసరగుట్టకు పోటెత్తిన భక్తులు

- ఈనెల 20వ తేదీ వరకు కార్తీక మాస ఉత్సవాలు





**కీసర/నవంబర్/17(ప్రజాజ్యోతి) :** తెలంగాణలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం కీసరగుట్ట శ్రీ భవాని శివ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి ఆలయ ఆవరణలో శివలింగాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాలు ఈ నెల నవంబర్ 20వ తేదీ వరకు కార్తీక మాస ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. భక్తుల కోసం ప్రతిరోజు ప్రత్యేక అభిషేకాలు,పూజలు, దీపారాధనలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్,తటాకం నారాయణ శర్మ , ఆలయ %జూం% కట్ట సుధాకర్ రెడ్డి, తెలిపారు. భక్తులు కార్తీక వనభోజనాలు చేసుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను దేవస్థానం అందుబాటులోకి తీసుకువచ్చింది.

## డీ-29 ఎస్సారెస్పీ కెనాల్‌కు రూ.3.13 కోట్లు మంజూరు

మల్లాపూర్ నవంబర్ 17,ప్రజాజ్యోతి:
మండలంలోని డీ-29 ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తులకు రూ.3 కోట్లు 13 లక్షల 50 వేలు మంజూరు ఐనట్లు జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జలపతి రెడ్డి



మాట్లాడుతూ..కెనాల్ దుస్థితిని స్థానికులతో కలిసి జువ్వాడి నర్సింహారావు కు వివరించగా,వెంటనే సంబంధిత మంత్రితో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేసినట్లు తెలిపారు.మండల ప్రజల ఎన్నేళ్ల ఆకాంక్ష నెరవేర్చిన జువ్వాడి నర్సింహారావు, ఉత్తంకుమార్ రెడ్డి లకు మండల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు బద్దం నర్సారెడ్డి,నల్ల రాజన్న,దుప్పుల నర్సయ్య,బండారి రమేష్,గడ్డం మైపాల్ రెడ్డి,లక్పతి రెడ్డి, ఉప్పులూరి సురేష్,ఈసాపెల్లి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాము భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన : కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల టౌన్, నవంబర్ 17,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును సోమవారం తనిఖీ చేసారు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్.ప్రతి నెల ఈవీఎం ల తనిఖీ లో భాగంగా గోడౌన్ లోని




యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలు... మెట్ పల్లి లో బహిరంగ సంచారం ?

### అధికారుల నిర్లక్ష్యం - ప్రజల ప్రాణాలు పణంగా !

మెట్‌పల్లి, నవంబర్ 17, ప్రజా జ్యోతి:
మెట్‌పల్లి పట్టణంలో నంబర్ ప్లేట్ లేని బైక్‌లు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. రోడ్లపై నిబంధనలు, చట్టాలు అన్నీ పక్కనబెట్టి వీటి సంచారం ప్రజల్లో భయం, ఆందోళన కలిగిస్తోంది. సంబంధిత అధికారుల ఎదుటే ఇలాంటి వాహనాలు రోజూ సంచరించినా, పట్టించుకునే అధికారులు లేరా? .తాత్కాలిక నంబర్ గడువు ముగిసి, గుర్తించలేని రిజిస్ట్రేషన్‌తో తిరిగే వాహనాలు హిట్ అండ్ రన్ ఘటనలకు, ఇతర నేరాలకు మార్గం సుగమం చేస్తున్నాయి. ప్రమాదం జరిగితే వాహన యజమాని వివరాలు తెలుసుకోవడం కష్టసాధ్యం అవుతోంది.
ఇంకా ప్రమాదకరమైన విషయం
మైనర్ పిల్లలు హెల్మెట్ లేకుండా, ముగ్గురు,నలుగురు కలిసి ఒకే బైక్‌పై హై స్పీడ్‌లో రోడ్లపై రేసులు చేయడం, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు, పాదచారులకు తీవ్ర ప్రమాదంగా మారిందని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.“ఇంత నిర్లక్ష్యం క్షమించదగింది కాదని కఠిన చర్యలు తీసుకోని, రోడ్లపై క్రమశిక్షణ తీసుకురండి” అని ప్రజలు కోరుతున్నాను. అధికారులు మేల్కొని నియంత్రణ చర్యలు ప్రారంభించకపోతే, మెట్‌పల్లి ప్రధాన వీధుల్లో ప్రమాదాల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## రోడ్డు దుర్భరం మరమ్మత్తుల కోసం ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన వ్యాపారస్తులు

జగిత్యాల టౌన్, నవంబర్ 17,ప్రజా జ్యోతి
జగిత్యాల పట్టణంలో పలుచోట్ల రోడ్ల పరిస్థితి రోజు రోజుకు దయనీయంగా మారుతుంది అని పట్టణంలో ని రోడ్లు గుంతలతో నిండిన రహదారుల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక వ్యాపారస్తులు 2025 నవంబర్ 17 సోమవారం రోజు ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి మా రోడ్లు బాగు



చేయండి అని వినతి పత్రం సమర్పించారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ రహదారులపై భారీ గుంతలు ఏర్పడి వర్షాకాలంలో మరింత ప్రమాదకరంగా మారాయని తెలిపారు ముఖ్యంగా జగిత్యాల పట్టణం లోని కొత్త బస్టాండ్ సమీపంలోని 38వ వార్డ్ పార్క్ లెన్ లో రోడ్లు,మురికి కాలువలు లేక ప్రజా గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించుకున్నా కానీ అధికారులు పట్టించుకోని వైనం. నిత్యం వేలాది ప్రయాణికులు స్కూల్ పిల్లలు, ఉద్యోగులు ప్రతిరోజూ ప్రయాణానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత శాఖల ద్వారా మరమ్మత్తులు చేపట్టాలని, అవసరమైన నిధులు కేటాయించాలనీ వారు కోరారు. రహదారుల దుస్థితి వల్ల అంబులెన్స్ సర్వీసులు కూడా సమయానికి చేరుకోలేని పరిస్థితి నెలకొన్నందున ఇది అత్యవసర సమస్యగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, ఎలమద్రి కిషోర్, నవీన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొగమంచు దృష్ట్యా వాహనాలను జాగ్రత్తగా డ్రైవ్ చేయండి

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల క్రైమ్, నవంబర్ 17,ప్రజాజ్యోతి
శీతాకాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ఉదయం,రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు అధికంగా ఏర్పడుతోంది. దీనివల్ల ముందున్న వాహనాలు స్పష్టంగా కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అన్ని వాహనదారులు తప్పనిసరిగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు.వాహనదారులకు, ప్రజలకు పోలీసుల సూచనలు
1.పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహన వేగం తగ్గించుకోవాలి, ఆవశ్యకమైతే రోడ్డు పక్కకు ఆపి పరిస్థితి మెరుగుపడిన తర్వాతే ప్రయాణం కొనసాగించాలి.
2.హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి ప్రయాణించాలి. హెడ్‌లైట్లు హై-బీమ్‌లో పెట్టకుండా లో-బీమ్‌లో ఉపయోగించాలి.
3.ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. ఆకస్మికంగా బ్రేక్ వేయడం ప్రమాదాలకు దారితీస్తుంది.
4.పొగమంచు ఉన్నప్పుడు ఓవర్‌టేక్ (ఓవర్ టేక్) చేయడం అత్యంత ప్రమాదకరం. ఎదురుగా లేదా పక్కన ఉన్న వాహనాలు స్పష్టంగా కనిపించనందున, ఓవర్‌టేక్ ప్రయత్నాలు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు.
5.పొగమంచు అధికంగా ఉన్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయకండి. ఒకవేళ రోడ్డు పక్కన పార్క్ చేయాల్సి వస్తే ఇండికేటర్లను ఆన్ చేయాలి. రోడ్ బే, పెట్రోల్ బంక్ వంటి సురక్షిత ప్రదేశాల్లో ఆగడం మంచిది.
6.రోడ్డుపై జీబ్రా లైన్లు, సైన్‌బోర్డులు కనిపించక పోవచ్చని గుర్తుంచుకొని అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి.
7.బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించాలి.
8.పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి, అవసరమైతే వాహనాలు పూర్తిగా ఆగేవరకు వేచి ఉండాలి.
9.హైవేలపై ప్రయాణించే వారు ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని బయలుదేరాలి.
10. బస్సులు, లారీలు, ఆటోలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలి.
“శీతాకాల రాత్రుల్లో పొగమంచు వల్ల దృష్టి తగ్గడం సహజం కానీ ప్రమాదాలు మాత్రం మన జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు అని ప్రతి డ్రైవర్ ఓర్పు, అప్రమత్తత, నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చు అని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 17 (ప్రజా జ్యోతి )
ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా



ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా ఓరిస్సన్

కరీంనగర్ టౌన్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)
స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో "ఒరిస్సన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ అంశాల పట్ల సమగ్ర అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అంశాలలో పట్టు సాధించే విధంగా సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చాలా చక్కగా ఆలయాల ప్రాముఖ్యత, న్యూట్రిషన్ విశిష్టత, సాంస్కృతిక వైభవం, ఆరోగ్యకరమైన అనారోగ్యమైన ఆహారం, మొబైల్ అవేర్నెస్, అల్ఫోర్స్ కైండ్నెస్ వాల్ అల్ఫోర్స్ ట్రైన్, జంక్ ఫుడ్ నష్టాలు, హెల్తీ ఫుడ్ ప్రభావాలు తదితర అంశాల పట్ల చాలా చక్కటి అవగాహన కల్పించారు.వివిధ రకాల వస్తువులతో క్యాంపస్ ను



చక్కగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు & ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ క్లబ్ విధానంరాష్ట్రానికి స్ఫూర్తిదాయకం

- రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలి
- ప్రతి ఏడాది సైకిళ్ల పంపిణీ, పరీక్ష ఫీజు చెల్లిస్తాం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 17( ప్రజాజ్యోతి)
విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, అన్ని రంగాల్లో వారు రాణించేందుకు కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా చేపట్టిన స్టూడెంట్స్ క్లబ్బుల ఏర్పాటు విధానం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విధానాన్ని రాష్ట్రమంతా అమలు చేయాల్సిందిగా ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు.జిల్లాలోని 172 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన, స్నేహిత, ఈకో స్పోర్ట్స్, కాన్షియస్ నెస్, రిటరల్లి ల్యాథర్న్ క్లబ్బులలో సభ్యులుగా ఉన్న 2566 మంది విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ టీ షర్టులను, బ్యాడ్జీలను అందించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 578 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను అందజేశారు.
కళాభారతిలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై విద్యార్థులకు టీ షర్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్బుల విధానం ద్వారా విద్యార్థుల్లో లీడర్ షిప్, ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అన్నారు. విద్యారంగ సమస్యలను వారు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటారని తెలిపారు. ఈకో క్లబ్ విధానం ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు, మార్కెటింగ్ పై విద్యార్థులకు అవగాహన వస్తుందని, తద్వారా వారు భవిష్యత్తులో రాణించే అవకాశం ఉందని తెలిపారు. డ్రగ్స్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండాలని, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. కరీంనగర్లో ఏర్పాటుచేసిన క్లబ్ ల విధానం రాష్ట్ర వ్యాప్తంగా స్ఫూర్తిదాయకమని, ఈ విధానాన్ని అన్ని పాఠశాలలో అమలు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తూ డ్రాపౌట్స్ ను తగ్గిస్తున్న జిల్లా కలెక్టర్ ను, విద్యాశాఖ అధికారులను అభినందించారు. విద్య, వైద్య అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందజేస్తామని, మరిన్ని సిఎస్ఆర్ నిధులను తెప్పించి అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. ప్రతి ఏడాది తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తానని, ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫీజు తానే చెల్లిస్తానని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ స్టవ్ లు, కుక్కర్లు అందజేస్తామని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న జిల్లా కలెక్టర్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రతి క్లబ్ విద్యార్థికి ప్రత్యేక బాధ్యత ఉందని తెలిపారు. స్నేహిత క్లబ్ ద్వారా బాలికల అభివృద్ధి, లైంగిక వేధింపుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా తమకు జరిగిన వేధింపులపై నిర్భయంగా విద్యార్థులు ఫిర్యాదు చేసే స్థాయికి వచ్చారని అన్నారు. సైన్స్ పై అవగాహన కోసం ఈకో క్లబ్ ఏర్పాటు చేశామని, విటమిన్ గార్డెన్ ల ద్వారా వ్యవసాయం, ఉత్పత్తి, మార్కెటింగ్ మంటి వాటిపై అవగాహన తెప్పిస్తున్నామని తెలిపారు. క్రీడారంగ అభివృద్ధికి స్పోర్ట్స్ క్లబ్, మాదకద్రవ్యాల నిరోధానికి కాన్షియస్నెస్ క్లబ్బులు ఎంతగానో దోహదం చేస్తున్నాయని వెల్లడించారు. ఇంగ్లీష్ భాషతో పాటు పలు భాషల్లో పట్టుకోసం లిటరల్లీ లాంథర్న్ క్లబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తద్వారా టెడ్ టాక్స్ షోలో జిల్లాకు చెందిన 14 మంది అంతర్జాతీయ న్యూయార్క్ వేదికపై నిలిచారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ, ఎల్పిజి కనెక్షన్లు, పరీక్ష






ఫీజు చెల్లింపు ద్వారా విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వినూత్నంగా చేపట్టిన ఈ 5 క్లబ్బులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు రాణించాలని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడారంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రమంత్రి, జిల్లా కలెక్టర్ కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, కృపారాణి, ఎంఈఓలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి"కి 288 దరఖాస్తులు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 288 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...

జగిత్యాల ప్రతినిధి, నవంబర్17,ప్రజాజ్యోతి.
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగాజిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి




వచ్చిన అర్జీదారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు, అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## జగిత్యాల రూరల్ ఎస్సైని కలిసిన మాల మహానాడు అఫ్ ఇండియా నాయకులు

జగిత్యాల రూరల్ ప్రజాజ్యోతి నవంబర్ 17 :
జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఉమాసాగర్ ఎస్సై గా ఆదివారం భాద్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సై ను కలిసి పుష్ప గుచ్చం అందించిన జిల్లా నాయకులు.



ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రూరల్ మండలం పరిధిలో నేరాలు అదుపుచేసి శాంతి భద్రతలు నెలకొల్పడమే తన ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. అదేవిధంగా అసాంఘీక కార్యకలాపాలు జరుగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. ఎస్సి, ఎస్టీ కేసులకు సంబంధించి పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాల సంఘాల జేఏసి జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దెల నారాయణ, జిల్లా అధ్యక్షులు చిత్తరి ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షులు తోట జగన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### ... అదనపు కలెక్టర్ డి.వేణు

### ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజా జ్యోతి), నవంబర్ 17:
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.



సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కొట్టే నిర్మల గ్రామ శివారు సర్వే నెంబర్ 568-ఏ , బి లో ఉన్న మూడు ఎకరాల 4 గుంటల భూమి 1993 లో కొనుగోలు చేసి, 2017-18 సంవత్సరానికి సాధా బైనామా కింద పట్టా చేసుకున్నామని, తమకు రైతు బంధు, పీఎం కిసాన్ సమాన్ నిధి అమలు అవుతుందని, అసలు పట్టాదారు తమ భూమిపై కేసు వేశారని మోఖా పరిశీలించి సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన శెట్టి నరసయ్య అప్పన్నపేట రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 209 లో ఉన్న భూమి తన మనుమరాళ్ళు శెట్టి ప్రవళిక, శెట్టి సుస్మిత కు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశానని, తమ వృద్ధాప్యంలో ఎటువంటి సహాయం చేయడం లేదని, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకొని తన పట్టా భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం చందపల్లి కు చెందిన అనూష ఇంటర్మీడియట్ పూర్తి చేశానని చందపల్లిలోని అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నందున అది తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన సంధ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశామని, బిల్లులు పడటం లేదని, ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లును త్వరితగతిన విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశము, సత్యనారాయణ స్వామి వ్రత పాల్గొన్న వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని దంపతులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సోమవారం ఉదయం స్థానిక 58వ డివిజన్,వివేకానంద కాలనీ వాస్తవ్యులు గుర్రం శ్రీకాంత్ చౌదరి ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి హాజరై సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు



స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని, సరికొండ వెంకటేశ్వర్లు. పాల్గొన్న శ్రీకాంత్ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు మరియు వివేకానంద కాలనీవాసులు, అయోధ్య నగర్ వాసులు ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ దయానంద్

సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన కంచర్ల దావీదు,దుర్గ వారి కుమారుడు,కుమార్తె ధర్మతేజ,దీక్షితల నూతన వస్త్ర వేడుకలు సోమవారం



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి, అభినందించారు. ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, జక్కుల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## ఫ్రెండ్స్ రెస్టారెంట్ ను ప్రారంభించిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి)
పట్టణంలోని సిద్ధారం రోడ్ లో గల నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ రెస్టారెంట్ అండ్ దాబాను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ కోసం ఎదురు చూడకుండా, తమకు ఉన్న నైపుణ్యంతో ఏదో ఒకటి జీవనాధారం ఏర్పాటు చేసుకొని,పదిమందికి ఆదర్శంగా ఉండి, ఎంతో మందికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని, వారు వ్యాపార ప్రారంభించడం పట్ల అభినందనలు తెలియజేశారు. మంచి క్వాలిటీ ఫుడ్ ప్రజలకు అందించి,మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఓట్ చోరీతోనే బీజేపీ గెలుపు

- ఓట్ చోరికి వ్యతిరేకంగా గాంధీ భవన్ లో మహా నిరసన

కొత్తగూడెం,నవంబర్ 17 (ప్రజాజ్యోతి):
తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోరికి వ్యతిరేకంగా సోమవారం గాంధీ భవన్ లో మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జాతీయ యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు ఉదయ భాను చిబ్, రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఇతర ముఖ్య నేతలు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం ప్రమాదంలో ఉందని, దేశవ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్, కేంద్ర ప్రభుత్వం కలిసి ఓట్లు చోరీ చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వివిధ మాధ్యమాల ద్వారా ఈ బాగోతాన్ని ఎండగడుతున్నారని, ఆయన పోరాటానికి మద్దతుగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటం చేసేందుకు భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ శ్రేణులు విస్తృతం ప్రచారం చేసి తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం రాకుండా అడ్డుకోవాలన్నారు. గులాం మతిన్, రామ్మూర్తి,సదా, అశోక్ బబ్లు, పినపాక అసెంబ్లీ ప్రెసిడెంట్ తరుణ్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మౌనిష్ గౌడ్, భద్రాచలం వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, అశ్వరావుపేట వైస్ ప్రెసిడెంట్ కిషోర్, చైతన్య నాయుడు, కరుణ్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# డయాగ్నస్టిక్ హబ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సోమవారం ఉదయం 9 గంటలకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వున్న డయాగ్నస్టిక్ హబ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామారావు, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ తో కలిసి టి హబ్ (డయాగ్నస్టిక్ టెస్టింగ్ సెంటర్) ను ఆకస్మికంగా తనిఖీ చేసి ల్యాబ్ మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్స్ కు పలు సూచనలు చేశారు. డయాగ్నస్టిక్ హబ్ లోని ల్యాబోరేటరీ పరికరాలు, ల్యాబ్ టెక్నీషియన్ల విధుల్ని పర్యవేక్షించారు. ల్యాబోరేటరీ సేవల వేగాన్ని మరింత మెరుగుపరచాలని, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని , ప్రజలకు వేగంగా నిర్ధారణా రిపోర్టులు అందించాలని, ల్యాబ్ టెస్టులకోసం వచ్చే పేషంట్లకు ఇబ్బందులు లేకుండా వాష్ రూం, త్రాగునీరు, సిట్టింగ్ సదుపాయాలు కల్పించాలని, ల్యాబోరెటరీ పరిసరాలు ఇన్ఫెక్షన్ లేకుండా చూడాలని తెలిపారు. కెమిస్ట్రీ ఎనలైజర్ కు చిన్న చిన్న సాంకేతిక లోపాలు ఏర్పడడం వల్ల ఈరోజు




టెక్నీషియన్ వచ్చి రిపేర్లు చేపడుతారని తెలిపారు.గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ లో వున్న సెంట్రల్ ల్యాబ్ మరియు ఎమర్జెన్సీ ల్యాబ్ లో ఎమర్జెన్సి పరీక్షల నిర్వహణ ఆలస్యం కాకుండా జరుగుతున్నాయని, క్లినికల్ బయోకెమిస్ట్రీ,క్లినికల్ పాథోలజీ,మైక్రో బయాలజీ లకు సంబంధించిన దాదాపు 134 టెస్టులను నిర్విరామంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 యూ.పి.హెచ్.సి.లు, 9 బస్తీ దవాఖానలు, 7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుండి ప్రతిరోజు డయాగ్నస్టిక్ హబ్ కు 1500 ల నుండి 2 వేల వివిధ రకాల శాంపిల్స్ టెస్టులకు వస్తున్నాయని,8 మంది ల్యాబ్ టెక్నీషియన్లు పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రోగ్రాం ఆఫీసర్ డా. బింధుశ్రీ, నోడల్ ఆఫీసర్ డా. సందీప్, ల్యాబ్ మేనేజర్ డి. బింధు భార్గవి అందుబాటులో వుండి పర్యవేక్షణ చేస్తారని, మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్ ఓవరాల్ పర్యవేక్షణ చేస్తారని,డయాగ్నస్టిక్( రోగ నిర్ధారణ) కు సంబంధించిన పరీక్షలు, సేవలు ప్రజలకు వేగంగా,శాస్త్రీయంగా జరుగుతున్నాయని,ఇంకా అదనపు పరికరాలు,సదుపాయల కోసం పై అధికారులకు వివరించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు

### విజయవాడ, డోర్నకల్ ప్యాసింజర్ రైలు హాల్ట్ పునరుద్ధరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో నాగులవంచ రైల్వేస్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూరాయి.ఈ ప్రాంతం నుంచి తరచూ మధిర,ఖమ్మం,కొండపల్లి,విజయవాడ,హైదరాబాద్ లకు వివిధ పనుల మీద ప్రజలు, ఉన్నత విద్య కోసం విద్యార్థులు వెళుతుంటారని,కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎం దృష్టికి గతంలో తీసుకెళ్లారు. నిజాం కాలం నాటి ఈ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు కల్పించాలని, పలు సర్వీసులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.దీంతో స్పందించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ హుటాహుటిన పనులు చేయించారు.స్టేషన్ లో అదనంగా లైట్లు, బెంచీల ఏర్పాటు
మూడో లైన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పుడున్న బెంచీలకు అదనంగా ప్లాట్ ఫామ్ –1 వద్ద పనులు చేపట్టినట్లు రైల్వే జీఎం తెలిపారు.స్టేషన్ భవనాన్ని ఆధునికీకరించామని, బుకింగ్ కౌంటర్ లో ఎల్ఈడి లైట్, ఒకటో ప్లాట్ ఫార్మ్ వెంట 14 లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.విజయవాడ–డోర్నకల్ సర్వీస్ కు హాల్ట్ సౌకర్యం



ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి విజ్ఞప్తి మేరకు నాగులవంచ రైల్వే స్టేషన్ లో విజయవాడ–డోర్నకల్ ప్యాసింజర్ రైలుకు హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు జీఎం తెలిపారు. గత నెల 25వ తేదీ నుంచే ఇది అమలవుతున్నట్లు పేర్కొన్నారు.ఎంపీ రఘురాం రెడ్డికి రైల్వే ప్రయాణికుల కృతజ్ఞతలు
దశాబ్ద కాలంగా నాగులవంచ రైల్వే స్టేషన్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని,ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి,వాటి పరిష్కారానికి కృషి చేశారని నాగులవంచకు చెందిన పలువురు రైల్వే ప్రయాణికులు, నాగులవంచ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కార్తీక మాస పూజల్లో పాల్గొన్న డాక్టర్ దయానంద్

సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి)
కార్తీక మాస సోమవారం సందర్భంగా మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు.



ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. పూజలు అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం శివుడికి ప్రీతికరమైన మాసమని, భక్తులు పూజలతో భగవంతుడిని స్మరిస్తారని,ఆ భగవంతుడు ఎల్లప్పుడూ అందరిపై ఉండి వారి కోరికలను తీర్చాలని అభివృద్ధిలో ముందుండా లని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,దొడ్డా శ్రీనివాసరావు,శివ వేణు,భీమిరెడ్డి సుబ్బారెడ్డి,యూత్ కాంగ్రెస్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కూనంనేని

### దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దు

కొత్తగూడెం,నవంబర్ 17(ప్రజాజ్యోతి):
రైతులు పండించిన ప్రతిగింజనూ కొనుగోలు చేసేవిధంగా అధికారులు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా సహించేదిలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార





సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని 'సోమవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండాసహకారసంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం యొక్క బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో చాతకొండ, పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన అవసరం తప్పిందని, దీనివల్ల వారికి సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచుపుడి జగన్, డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, తహసీల్దార్ శిరీష, ఎంపిడివో అంకుబాబు, ఎంపివో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏఈ రాకేష్, సివిల్ సప్లై డీటీ మహేష్, విద్యుత్ శాఖ ఏఈ రఘురామయ్య, హౌసింగ్ ఏఈ డేవిడ్, ఆర్ఐ శివకృష్ణ, సిపిఐ నాయకులు దీటి లక్ష్మీపతి, నూనావత్ గోవిందు, మంద గ్రాబ్రియల్, కోడి లింగయ్య, వర్స లక్ష్మయ్య, మాధవరావు, మంకెన ప్రసాద్, క్రాంతిభూషణ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం మాజీ ఎంపీ నామ ప్రగాఢ సంతాపం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అనేక మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.



మక్కా యాత్ర ముగించుకొని మదీనా వెళ్తున్న సమయం లో ప్రయాణిస్తున్నా బస్సు డిజిల్ ట్యాంకర్ ను ఢీకొని భారతీయ యత్రికులు సజీవ దహనమైన ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన,ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.అలాగే, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించే విధంగా సౌదీ అధికారులతో, భారత్ రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి బాధిత కుటుంబాలకు సహాయం అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

- -ఏసిబి అదుపులో ఇల్లెందు సివిల్ సప్లై డిటి, టెక్నీషియన్, రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు
- -రేషన్ డీలర్ నుంచి రూ. 30వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ ముగ్గురు
- -గతంలోనూ ఏసీబీకి చిక్కిన డీటీ యాకూబ్ పాషా

ఇల్లెందు, నవంబర్ 17, ప్రజాజ్యోతి:
ఇల్లందు సివిల్ సప్లై డిటి మొహమ్మద్ యాకూబ్ పాషా, ఈపాస్ టెక్నికల్ అసిస్టెంట్ ఏ విజయ్, ఇల్లెందు రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరిష్ సోమవారం ఏసీబీకి చిక్కారు. ఎసిబి డిఎస్పి వై. రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఓ రేషన్ షాపులో స్టాక్ తక్కువగా ఉన్నందున రూ 30 వేలు లంచం ఇవ్వాలని సంబంధిత డీలర్ ను డిమాండ్ చేశారు. ఈ క్రమంలో డిటి యాకూబ్ పాషా, విజయ్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరిష్ కు రూ 30 వేలు నగదు ఇవ్వాలని రేషన్ డీలర్ ను ఆదేశించారు. ఈ క్రమంలో రేషన్ డీలర్ డ్రైవర్ కావడంతో తమ వద్ద అంత డబ్బు లేదని చెప్పినప్పటికీ వినకుండా చెల్లించాల్సిందేనని డిటి, విజయ్, రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరిష్ ఒత్తిడి చేశారన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ డీలర్ ఏసీబీని సంప్రదించి వివరాలు తెలపడంతో సోమవారం



ఉదయం రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరీష్ కు చెందిన జగదాంబ సెంటర్ లోని ఓ సెల్ షాప్ లో రేషన్ డీలర్ డబ్బులు ఇస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. మొదట పట్టుబడ్డ రేషన్ షాప్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరీష్ ను ఇల్లందు తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి పూర్తిస్థాయి విచారణ చేపట్టగా సివిల్ సప్లై డిటి, టెక్నీషియన్ విజయ్ ఒత్తిడి మేరకే డీలర్ నుంచి డబ్బు తీసుకున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

గతంలోనూ సివిల్ సప్లై డీటీ ది ఇదే తంతు

ప్రస్తుతం ఏసీబీకి పట్టుబడ్డ ఇల్లెందు సివిల్ సప్లై డిటి మహమ్మద్ యాకూబ్ పాషా 2011లో కొణిజర్లలో ఓ వైద్యుడు నుంచి రూ. 30 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా దొరికారని తెలిపారు. ఆ కేసు ఇంకా కొనసాగుతుందని ఈ క్రమంలో మళ్లీ పట్టుబడ్డాడని డిఎస్పి వై రమేష్ తెలిపారు. సివిల్ సప్లై డిటి యాకూబ్ పాషా పై చాలా ఫిర్యాదులు అందాయని గత కొంతకాలంగా నిఘా పెట్టామని తెలిపారు. రేషన్ షాపులను తనిఖీలు చేయడం చిన్నచిన్న పొరపాట్లు ఉన్న రూ. వేలలో డబ్బులు డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. రేషన్ డీలర్ కు విసుకు చెంది ఏసీబీకి సమాచారం అందించినట్లు స్పష్టం చేశారు.

లంచం డిమాండ్ చేస్తే సమాచారం ఇవ్వండి



ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీకి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డిఎస్పి వై రమేష్ తెలిపారు. 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏసిబి కి సమాచారం ఇస్తే వారి పనులు కావనే అనుమానం వద్దని, ఆయా పనుల బాధ్యత ఏసిబి దేనని తెలిపారు.

# వదిలిపెట్టేదేలే

మొదటిపేజీ తరువాయి..

15 మంది మృతి చెందగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకి అప్పగించింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏన్ఐఏ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పలువురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు.. అనుమానితులను అదుపులోకి తీసుకుని




విచారిస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ కారు పేలుడుకు సంబంధించి సోమవారం మరో వ్యక్తిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. జమ్మూకాశ్మీర్‌కు చెందిన జాసిర్ బిలాల్ వాని అలియాస్ డానిష్?ను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ కారు బ్లాస్ట్ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో డానిష్‌కు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాంబ్ పేలుడు కోసం ఉమర్ నబీకి డానిష్ సాంకేతిక సహాయం అందించాడని.. డ్రోన్ల ద్వారా ఉగ్రవాద దాడులకు సహకరించాడని అధికారులు వెల్లడించారు.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు

# ఉరిశిక్ష

మొదటిపేజీ తరువాయి..

అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రిబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయంలోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హత్యకు గురైన అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ భార్యే ఈ ఖలీదా. వీరిద్దరే తమదైన సిద్ధాంతాలు, పోరాటాలతో మూడు దశాబ్దాల పాటు బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రను రచించారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు. ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

# విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి బాల వైజ్ఞానిక వేదిక : కరస్పాండెంట్ శరత్ కుమార్

నారాయణఖేడ్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి): విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి బాల వైజ్ఞానిక ఈ తక్షిల విద్యాలయం ఓ వేదిక కావడం నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థుల అదృష్టంగా భావిస్తున్నానని ఈ తక్షిలా కరస్పాండెంట్ శరత్




కుమార్ సోమవారం తెలిపారు. విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి బాలల వైజ్ఞానిక ఈ తక్షిల విద్యాలయంలో ప్రారంభించడం ఓ శుభసూచికమని తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం రుజాల్పూర్ గ్రామ పరిధిలోని ఈ తక్షిల విద్యాలయంలో సంగారెడ్డి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఈ తక్షల కరస్పాండెంట్ శరత్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా టెక్నాలజీ సంబంధించిన అంశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. 18, 19, 20, తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి,సంజీవ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, విద్యాలయ అధికారులు జిల్లా సైన్స్ అధికారులు తదితర అధికారులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైయిర్ అవార్డుల ప్రదర్శనలకు నారాయణఖేడ్ వేదిక కానుందన్నారు. మారుమూల ప్రాంతంలో మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వందల సంఖ్యలో ప్రదర్శనలతో వేలాది మంది విద్యార్థులతో నూతన ఆవిష్క రణల వేదికకు సిద్ధమైందన్నారు.నేటి నుండి 20వ తేదీవరకు నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ శివారులోని జుజాల్పూర్ వద్ద గల ఈ- తక్షిల పాఠశాలలో ఈ భారీ ప్రదర్శన నిర్వహించ డానికి అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటే శ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి పి.సిద్దారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. నేటి నుంచి 2 రోజుల పాటు నిర్వహణ వేలాదిగా తరలిరానున్న విద్యార్థులకు అన్ని ఏర్పాటులు చేశామన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతోపాటు కళాశాల స్థాయి విద్యా ర్థులతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రధాన అంశంగా అభివృద్ధి చెందిన స్వయం సమృద్ధి భారతదేశం కోసం శాస్త్ర సాంకేతిక రంగాలైన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం పై నూతన ఆవిష్కరణలు చేయనున్నారు. అలాగే ఉప అంశాలుగా సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయాలు, హరిత శక్తి- పునరుత్పాదక శక్తి. అభివృద్ధి



చెందుతున్న సాంకేతికత, వినోద భరతమైన గణిత నమూనాలు, ఆరోగ్యం- పరిశుభ్రత తదితర ప్రధాన ఆం శాలతో నూతన ఆవిష్కరణలు, పరిష్కారాలు చూపుతూ విద్యార్థులు ప్రదర్శనలు చేనున్నారని తెలిపారు. జూనియర్ విభాగంలో 6, 7, 8వ తరగతులు.. సీని యర్ విభాగంలో 9, 10, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు ప్రతీ ఉప అంశానికి ఒకరు చొప్పున ప్రతీ పాఠశాల నుంచి గరిష్టంగా 5 ప్రాజెక్టులు పాల్గొంటాయని. ఒక పాఠశాల నుంచి ఎన్ని ప్రాజెక్టులు తీసుకు వచ్చినా ఒక గైడ్ టీచర్కు మాత్రమే అవకాశం కల్పించారని తెలిపారు. బీఈడీ, డీఎడ్ ట్రెయినీ విద్యార్థులు కూడా నూతన ఆవిష్కరణలతో భారీగా ప్రదర్శనలు ఉన్నామని తెలిపారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఇప్పటికే 500పైగా ప్రదర్శనలు నమోదు చేసుకున్నాయన్నారు. 18వ తేదీవరకు గత ఏడాది తరహాలోనే సుమారు 700 ప్రదర్శ నలు నమోదు చేసుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. ప్రదర్శనల్లోనే వెయ్యి మంది విద్యార్థులు పాల్గొనగా నిత్యం 5వేల మంది విద్యార్థులు ప్రదర్శనలను తిలకరించనున్నారు.. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బోధనా అభ్యసనా సామగ్రిని ప్రదర్శించే ఆవకాశం ఇచ్చారన్నారు. ప్రదర్శనలో రెండో రోజు సాయంత్రం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అనే అంశంపై సెమినార్ను ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో జిల్లా స్థాయికి ఎంపిక అయిన 120 ప్రాజెక్టులకు సంబం ధించిన విద్యార్థులు పాల్గొంటారన్నారు,జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనకు సంబంధించి అధ్యాపకులు, విద్యార్థులను సంసిద్ధులను చేయాలన్నారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదివరకే










అన్ని పాఠశాల లకు సమాచారం అందించామని తెలిపారు.

# వివీరా హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవం

## ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి భారీగా స్పందన

## అన్ని వైద్య సేవలపై భారీ ఆఫర్లు ప్రకటించిన వివీరా

అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 17 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి కెప్టెన్ కుక్ సమీపంలోని ఆనంద్ నగర్ కాలనీలో గల వివీరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వితీయ




వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్నిఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వివీరా హాస్పటల్ అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకుందన్నారు. ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ప్రజల నుండి భారీగా స్పందన రావడంతో జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్ట్ న్యూరాలజిస్ట్ జనరల్ సర్జన్ ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు షుగర్ బిపి థైరాయిడ్ బిఎండి పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారికి విలువైన తగు సలహాలు సూచనలు అందజేశారు. రక్తదాన శిబిరం ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, దాతలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ఇతర సందర్భాల్లో సరైన సమయంలో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని వారు పిలుపునిచ్చారు. ద్వితీయ వార్షికోత్సవం జరుపుకోవడం గర్వంగా ఉంది వివీరా హాస్పటల్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, మేనేజింగ్ డైరెక్టర్లు నాగబాబు, శ్రీకాంత్ యాదవ్, డైరెక్టర్ ధర్మతేజ గౌడ్ మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. అందరికీ అందుబాటులో మెరుగైన వైద్య సేవలను కార్పొరేట్ తరహాలో అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. నమ్మకంతో తమ హాస్పిటల్ వచ్చి అనుభవజ్ఞులైన వైద్యుల వైద్య సేవలను అందుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్లాలని వారు విజ్ఞప్తి






చేశారు. వివిరాలో అన్ని అనారోగ్య సమస్యలకు వైద్య సదుపాయం కన్సల్టెంట్ ఫిజీషియన్ దయాబెటాలజిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ఉచిత మెగా ఆరోగ్య శిబిరంలో జనరల్ మెడిసిన్, దయాబెటాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, న్యూరో, దయాగ్నోస్టిక్స్, రక్త పరీక్షలు, లివర్, కిడ్నీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వివీరా హాస్పటల్లో 24 గంటలు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఎక్స్క్యూటివ్ హెల్త్ చెకప్, మాస్టర్ హెల్త్ చెకప్, ఫీవర్ ప్రొఫైల్, దయాబెటిక్ ప్రొఫైల్, కార్డిక్ రిస్క్ మ్యాటర్స్, ఆంటీనాటల్ ప్రొఫైల్, పిసిఒడి, కంప్లీట్ ఇన్ ఫర్టిలిటీ ప్రొఫైల్, సర్వీసెస్, సర్జరీస్ వాటిపై ప్రత్యేక ఆఫర్ అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యూరో ఫిజీషియన్ డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ తలనొప్పి మెడ నొప్పి పక్షవాతం ఫిట్స్ జిపిఎస్ వంటి వాటికి మెరుగైన చికిత్స అందించబడుతుందన్నారు. న్యూరాలజీ టెస్టులు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్యాకేజీ రూపంలో భారీ డిస్కౌంట్ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ డాక్టర్ కీర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వైద్య సేవల ధరలను తగ్గిస్తూ ప్యాకేజీ రూపంలో సగం ధరలకే అందరికీ అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. జనరల్ ఫిజీషియన్, న్యూరో ఫిజీషియన్, గైనకాలజిస్ట్, క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ, అందుబాటులో ఉంటారు కాబట్టి హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కళ్లకుంట్ల, డాక్టర్ మార ప్రమోద్ కుమార్, డాక్టర్ బి దేవి, డాక్టర్ గౌతమ్ గౌడ్, డాక్టరు గురవయ్య, బిజెపి జిల్లా నాయకులు సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, కాంగ్రెస్ నాయకులు చెన్న గౌని రవీందర్ గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, బిజెపి నాయకులు బండారి భాస్కర్, తుర్కయంజాల్ బిజెపి నాయకులు నర్సింహారెడ్డి, బిజెపి నాయకులు ఉగాది ఎల్లప్ప, పారంధ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

మొదటిపేజీ తరువాయి..

ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కోట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

## అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

మొదటిపేజీ తరువాయి..

నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ భవనాలను నేలమట్టం చేశారు. హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. తమ ప్లాట్లను ఆక్రమించి సంధ్యా శ్రీధర్ రావు రోడ్లు వేశారని తెలంగాణ హైకోర్టును బాధితులు ఆశ్రయించారు. ఈ క్రమంలో సంధ్యా శ్రీధర్ రావు అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. న్యాయస్థానం ఆదేశాలతో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుతో ముందుకెళుతున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. హైడ్రా అధికారులు తమకు అండగా నిలవడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్

న్యూఢిల్లీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ముందు సోమవారం నాడు హాజరుపరిచారు. ఈ మేరకు 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఆ వెంటనే రషీద్‌ను ఎన్ఐఏ కార్యాలయానికి అధికారులు తరలించారు. అమీర్ రషీద్ అలీని కోర్టుకు హాజరుపరిచే సమయంలో మీడియాను అనుమతించలేదు. కోర్టు కాంప్లెక్స్ చుట్టూ ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోహరించారు. అల్లర్ల వ్యతిరేక టీమ్‌నూ సిద్ధం చేశారు. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుడు ఘటనలో 10 మంది మృతిచెందగా, 13మంది గాయపడ్డారు. ఐఈడీ అమర్చి పేల్చిన ఐ20 కారు అమీర్ పేరుతో రిజిస్టర్ కావడంతో ఎన్ఐఏ అతన్ని అదుపులోకి తీసుకుంది. సూసైడ్ బాంబర్ ఉమర్ నబీతో కలిసి ఈ దాడికి అమీర్ రషీద్ కుట్రపన్నినట్టు ఎన్ఐఏ వెల్లడించింది. అమీర్ జమ్మూకశ్మీర్‌లోని పంపోర్‌కు చెందిన వ్యక్తి కాగా, ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967